

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

08 పేజీలు బుధవారం 08 నవంబర్ 2023 www.navatelangana.com

రహస్య మంతనాలు

- అసంతృప్తులకు వల
- విందు, వినోదాలతో మచ్చిక
- కండువాలు మార్చుతున్న నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లాలో పోటీ చేసే అభ్యర్థులు ఇంటింటి ప్రచారంతోపాటు, ఆ గ్రామంలో ప్రచార నిర్వహించినప్పుడు అక్కడ తనకు వ్యతిరేకంగా పనిచేసే నాయకులపై రహస్యమంతనాలు జరుపుతున్నారు. ప్రచారంలో భాగంగా ఆ గ్రామంలో ఆ మండలంలో తమకు అనుకూలతలు, ప్రతికూలతలను పరిశీలిస్తూ ముందుకు సాగుతున్నారు. అదే సందర్భంలో ప్రతికూలంగా ఉన్నట్టయితే వెంటనే తన విధేయులతో అవతలి పక్షం వారితో రహస్య మంతనాలు జరుపుతూ వారికి విందు, వినోదాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆ విషయాన్ని మూడో కంటికి తెలియకుండా జిల్లా శివారు ప్రాంతాల్లో చర్చలు జరుపుతున్నారు. ఆ వ్యక్తి స్థాయిని బట్టి వారికి ముడుపులు ముట్టజెప్పుతున్నారు. దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది.



నవతెలంగాణ- భువనగిరిరూరల్

ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ హోరాహోరీగా తలపడుతున్నాయి. బీజేపీ నామమాత్రంగానే పోటీచే అవకాశం ఉండగా సీపీఐ(ఎం) ప్రజా సమస్యల ఎజెండా గానే పోటీ చేస్తుంది. కాగా ప్రధాన పార్టీలు గ్రామాల్లోని కుల సంఘాలకు, ఇతర సంఘాలకు భవనాలు, రహదారులు, దేవాలయాలు సమకూర్చుతామనే హామీతో పాటు అవసరమైన నిధులు ఇస్తూ ఓట్లను గంపగుత్తుగా తమకు వచ్చేలా పాట్లు పడుతున్నారు. ప్రధాన వర్గాలను ఆకర్షించేలా ఒకరు మందు విందును ఏర్పాటు చేస్తే, మరొకరు విందు సమావేశాలు నిర్వహిస్తున్నారు. కొంతమంది నాయకులు పుట్టినరోజు అని చెబుతూ మందు, విందు వేడుకలతో పార్టీలను నిర్వహిస్తున్నారు. వేడుకల పేరుతో అందరూ హాజరయ్యేలా చూస్తూ వారిని తమ అభ్యర్థికి ఓటు వేసేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ఒక గ్రామంలో ఒక పార్టీలో మరొక పార్టీలోకి చేరితే, రెండో రోజు ఆ వ్యక్తిని మళ్లీ తిరిగి ఆదే పార్టీలోకి చేర్చుకుంటున్నారు. మండల స్థాయి, జిల్లా స్థాయి నాయకులు పార్టీలు మారుతుండడంతో కిందిస్థాయి కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారు.

అసంతృప్తులపై వల...

అసంతృప్తి నాయకుల పై ప్రధాన పార్టీల నాయకులు ఇతర పార్టీ నాయకులపై వల విసురుతున్నారు. వారిని

▸ మిగతా 7లో...

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి

- సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు కోరారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో చౌటుప్పల్, నారాయణపురం మండలాలతోపాటు చౌటుప్పల్ మున్సిపల్ కమిటీల సంయుక్త సమావేశం ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో సాగు, తాగునీరు, విద్య, వైద్యం, భూ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహించిన ఘనత సీపీఐ(ఎం)దేనన్నారు. పేద ప్రజల సంక్షేమం, కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతుల సమస్యలపై అన్ని రాజకీయ పక్షాల కన్నా అగ్రభాగాన నిలబడిన సీపీఐ(ఎం)ను ప్రజలు ఆదరించాలని కోరారు. పేద ప్రజలు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతుల పక్షాన పోరాడేందుకు సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించి చట్టసభలకు పంపించాలన్నారు. జహంగీర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో అవకాశవాద బీఆర్ఎస్, కాంగ్రెస్, మతోన్మాద బీజేపీలను ఓడించాలని పిలుపునిచ్చారు.మునుగోడు నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డిని ప్రకటించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్.డి.పాషా, గుంటోజు శ్రీనివాస్‌చారి, చౌటుప్పల్ మండల, మున్సిపల్ కార్యదర్శులు గంగదేవి సైదులు, బండారు నర్సింహా, నారాయణపురం మండలకార్యదర్శి దోడ యాదిరెడ్డి,

▸ మిగతా 7లో...



మరో రెండు స్థానాలు ప్రకటించిన సీపీఐ(ఎం)

- మునుగోడు నుండి దోనూరు నర్సిరెడి
- కోదాడ నుండి మట్టిపల్లి సైదులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

సీపీఐ(ఎం) పోటీ చేసే అభ్యర్థులను మంగళవారం మరో మారు ప్రకటించారు. ఇద్దరు పేర్లతో కూడిన జాబితాను విడుదల చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మునుగోడు నుంచి దోనూరు నర్సిరెడ్డి, కోదాడ నుంచి మట్టిపల్లి సైదులు పేర్లను ఖరారు చేస్తూ ప్రకటించారు. దీంతో ఇప్పటి వరకు ఏడుగురు పోటీలో ఉండబోతున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 19 స్థానాలకు పేర్లను ప్రకటించారు. సీపీఐ(ఎం) అభ్యర్థులు ఈ నెల 9, 10తేదీల్లో నామినేషన్లు దాఖలు చేయనున్నారు.

కమ్యూనిస్టు నాయకులను గెలిపించండి

ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేసే కమ్యూనిస్టు నాయకులను గెలిపించాలని

▸ మిగతా 7లో...

ఏ దశలోనూ తప్పిదాలకు తావివ్వొద్దు

- ఎన్నికల మార్గదర్శకాలను విధిగా పాటించాలి :కలెక్టర్ కర్ణన్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎన్నికల విధులు అత్యంత కీలకమైనవని, ఏ దశలోనూ తప్పిదాలకు తావివ్వకుండా సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో పోలింగ్ అధికారుల, సహాయ పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. శిక్షణకు హాజరైె పోలింగ్ అధికారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేందుకు పోలింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. పోలింగ్‌కు ఒకరోజు ముందు, పోలింగ్ రోజున, పోలింగ్ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, విధులు ఏమిటి అనే దానిపై స్పష్టమైన అవగాహన కల్గివుండాలన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ ప్రారంభానికి ముందు రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలన్నారు. పోలింగ్ అధికారులు విధిగా మాక్ పోల్ సర్టిఫికెట్ ను సర్టిపై చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో అబ్సెంట్, షిఫ్టెడ్, డెత్ ఓటర్ల మార్క్ జాబితా పై జాగ్రత్త వహించాలన్నారు. ఈవిఎమ్ మిషన్, వివి ప్యాట్, బ్యాలెట్ యూనిట్ లలో సాంకేతిక సమస్యలు తలెత్తితే ఎలాంటి చర్యలు తీసుకుంటారు అని పోలింగ్ అధికారులను ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. ఎన్నికల విధులకు సంబంధించి ప్రతి విషయాలు బుక్ లెట్ రూపంలో అందించడం జరిగిందని, దానిని చదువుకొని అవగాహన పొందాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి పోస్టల్ బ్యాలెట్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, తమకు కేటయించిన విధులు సక్రమంగా చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఓ బిక్షపతి, అధికారులు పాల్గొన్నారు.

మిగిలింది...3రోజులే..!

- కొనసాగుతున్న నామినేషన్లు
- ఉమ్మడి జిల్లాలో 47 నామినేషన్లు దాఖలు
- నల్గొండలో నామినేషన్ వేసిన ఎంపీ వెంకట్ రెడ్డి

7లో...

నవతెలంగాణ

నల్లగొండ

బుధవారం నవంబర్ 08, 2023 | www.navatelangana.com

జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష గడువు పెంపు

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం చలకుర్తి క్యాంపులో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో 2024 -2025 విద్యా సంవత్సరానికి గానూ 9వ తరగతి మరియు ఇంటర్ ప్రథమ సవత్సరం తరగతులకు గాను ఖాళీగా ఉన్న పరిమిత సీట్ల ప్రవేశానికి అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరాఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఆర్.నాగభూషణం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 15 వరకు దరఖాస్తు గడువును పొడగించినట్లు తెలిపారు. అభ్యర్థులు ప్రస్తుతం 8వ తరగతి చదువుతూ 01.05.2009 నుంచి 31.07.2011 తేదీల మధ్య జన్మించి ఉండాలని, ఇంటర్మీడియట్ ప్రవేశం కోరే విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఉమ్మడి నల్గొండ జిల్లాలో చదువుతూ 01.06.2007 నుంచి 31.07.2009 తేదీల మధ్యలో జన్మించి ఉండాలని తెలిపారు. అలాగే వారి తల్లిదండ్రుల నివాసం ఉమ్మడి జిల్లాలోనిదై ఉండాలని, రెండు తరగతుల ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి10,2024 న నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

సీఎం పదవిపై కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు

- ఎప్పుడో ఒకసారి నేను సీఎం అవుతా
- నల్లగొండ నా ఆశ.. నా శ్వాస.. నాప్రాణం
- మరోసారి సేవచేసే అవకాశం కల్పించండి
- నామినేషన్ సందర్భంగా క్లాక్ టవర్ సెంటర్లో జరిగిన సభలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

'నాకు రాజకీయ జన్మనిచ్చిన నల్లగొండ నియోజక వర్గాన్ని నా ప్రాణం ఉన్నంతవరకు మర్చిపోను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నాకు రాజకీయంగా ఉన్నత స్థానం కల్పించారు. నల్లగొండ నియోజకవర్గ ప్రజల కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధం. నా చర్మంతో చెప్పులు కుట్టిన వారి రుణం తీర్చుకోలేనిది. మరోసారి గెలిపించి సేవ చేసే అవకాశం కల్పించండి. నల్లగొండ నుండి కోమటిరెడ్డి సీఎం అయ్యే రోజు వస్తుంది.. ఏదో ఒక రోజు సీఎం మాత్రం అవుతా' అని భువనగిరి ఎంపీ, నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేసిన కోమటిరెడ్డి కార్యకర్తలతో నల్లగొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గడియారం చౌరస్తాలో నామినేషన్ కు ముందు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గత ఎన్నికలలో దత్తత పేరుతో సీఎం కేసీఆర్ నల్లగొండ నియోజక వర్గ ప్రజలను వంచనకు గురిచేశాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని, ఉద్యోగ ఖాళీలన్నింటిని భర్తీ చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఒకటో తారీఖున వేతనాలు చెల్లిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ స్కీములను కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్లగొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్ది సుమన్, తిప్పర్తి జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, నల్గొండ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకూరి రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ తుది జాబితా విడుదల

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీజేపీ అభ్యర్థుల తుదిజాబితాను మంగళవారం ఆ పార్టీ విడుదల చేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మిగిలి ఉన్న మూడు స్థానాలను అభ్యర్థులను ప్రకటించారు. మిర్యాలగూడ నుంచి సాదినేని శ్రీనివాసరావు మునుగోడు నుండి చలమల్ల కృష్ణారెడ్డి, నకిరేకల్ నుండి నకిరేకంటి మొగులయ్యలను అభ్యర్థులుగా ప్రకటించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సాదినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మోడీ నిధులతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఆ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు సాదినేని శ్రీనివాసరావును శాలువా పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రతన్ సింగ్ నాయక్, రేపాల పురుషోత్తం రెడ్డి, రమణారెడ్డి, జానకిరామ్ రెడ్డి, చిలుకూరి శ్యామ్, బాషా పాల్గొన్నారు.

కూసుకుంట్లను గెలిపించాలంటూ ప్రచారం



నవతెలంగాణ-చండూరు

బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలవాలని బిఆర్ఎస్ నాయకులు మంగళవారం మండలంలోని శిర్దపల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచారం ముమ్మనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకటరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన బి ఆర్ ఎస్ సంక్షేమ పథకాలను గ్రామంలో వివరించారు. పథకాలు భేష్ గా ఉన్నాయన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉన్న వ్యక్తిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇడికోజు వెంకటాచారి, మండల సమితి కన్వీనర్ సిద్ధ గొని నగేష్, ఆనంద్, లక్ష్మయ్య, బొల్లం శ్యాంసుందర్, గుంటూజు నరేష్, శివలింగం పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



అప్పుల బాధ తాలలేక రైతు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్త బావి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మావిళ్ళ సాలయ్య(45) తనకున్న ఏడెకరాల పొలంలో పత్తి వేశాడు. వర్షాలు సక్రమంగా లేక పత్తి పంట దిగుడి రాకపోవడంతో పంటసాకు తెచ్చిన అప్పులు పెరిగిపోవడంతో అప్పులను ఎలా తీర్చాలో అన్న బెంగతో మనస్థాపానికి గురై మంగళవారం ఉదయం 7:30 గంటల సమయంలో ఇంటి నుంచి పొలం వద్దకు వెళ్లి పొలంలో ఉన్న రేకుల రూమ్ లో ఇనుప పైపుకు తాడుతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భర్త ఇంటికి రాకపోవడంతో అతని భార్య ఉదయం 9 గంటలకు పొలం వద్దకు వెళ్లి చూడగా అప్పటికే ఉరేసుకున్నట్టు గుర్తించింది. వెంటనే సమాచారం గ్రామస్తులకు, పోలీసులకు ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై వీరబాబు తెలిపారు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.



కోమటిరెడ్డి కాలమంతా కమీషన్లకే

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి 20 ఏండ్లు అధికారంలో ఉండి చేసింది శూన్యమని, కాలమంతా కమీషన్లు తెచ్చుకోవడానికే తీసుకున్నాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంగళవారం నల్గొండ మండలం చిన్న సూరారం, పెద్ద సూరారం, చందనపల్లి, కాజీరామారం, రెడ్డి కాలనీ, దండంపల్లి, దుప్పలపల్లి, జి. చెన్నారం, తొరగల్ గ్రామాల్లో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండి చైర్మన్ నాగరత్నం రాజు, సీనియర్ నాయకులు కటికం సత్తయ్య, బకరం వెంకన్న, రాజరాం రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ జలేందర్ రెడ్డి, డా. సుహాన్ , చిన్న సూరారం మండల అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి , మండల మహిళా అధ్యక్షురాలు విమలమ్మ , సర్పంచ్ నర్సింహ్మా, పెద్ద సూరారం సర్పంచ్ రమాదేవి, మాజీ ఎంపీపీ నారపాక భిక్షం, చందనపల్లి సర్పంచ్ మణెమ్మ , పలు గ్రామాల సర్పంచులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు నోముల భగత్ పరామర్శ

నవతెలంగాణ-పెద్దవూర

నిడమనూరు మండలం, ముప్పారం గ్రామానికి చెందిన మేరెడ్డి దామోదర్ రెడ్డి గారి సతీమణి వెంకటమ్మ గారి దశదిన కర్మకు మంగళవారం నాగార్జున సాగర్ బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే నిడమానూరు మండల కేంద్రానికి చెందిన కమిషట్టి కృష్ణమూర్తి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ సలహాదారులు బొల్లం రవి, మండల ప్రధాన కార్యదర్శి నల్లబోతు వెంకటేశ్వర్లు, బొల్లం సైదులు, చెన్న కృష్ణా రెడ్డి, దేవాలయం చైర్మన్ దరిబు లింగప్ప, ఉపసర్పంచ్ అలివేలు కొండల్, ఎస్సి సెల్ అధ్యక్షులు అల్లపల్లి నరేష్, ఆదిమల్ల భాస్కర్, నూనె ఉపేందర్, అల్లం పల్లి వెంకన్న మాతంగి కొండల్, ఆలంపల్లి వెంకన్న, వెంకటేశ్వర్లు ఉన్నారు.

అభ్యర్థుల గెలుపుకోసం కాంగ్రెస్ శ్రేణుల పూజలు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని దేవాలయంలో మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు శ్రీ ఆంజనేయ స్వామి వారికి ఆకు పూజ, అభిషేకం నిర్వహించారు. నల్గొండ, మునుగోడు, నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం లు అధిక మెజార్టీతో గెలవాలని వేడుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కంచర్ల వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

అమ్మాయిలు అన్ని రంగాల్లోనూ ముందుండాలి

నవతెలంగాణ-చిట్యాల

అమ్మాయిలు మంచిగా చదువుకొని అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని భేటీ పడావో, భేటీ బచావో మిషన్ జిల్లా కోఆర్డినేటర్ బి ఝాన్సీ లక్ష్మి అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అన్నారు. అమ్మాయిలకు ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, అండాలు, పద్మ, సునీత, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

రేపు జయవీర్ నామినేషన్

నవతెలంగాణ-హాలియా

నాగార్జున సాగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జయవీర్ తరుపున బీఫామ్ ను అందుకుంటున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీర్ కుందూరు. 9వ తేదీన నామినేషన్ వేయనున్నట్లు జైవీర్ తెలిపారు.

బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జున సాగర్ నియోజకవర్గం మండలం, పులిచర్ల, పొట్టేవాని తాండా గ్రామాలకు చెందిన సుమారు 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి మంగళవారం హాలియా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చెరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకటయ్య, వార్డు మెంబెర్ రామారావు, యూత్ నాయకులు అఖిల్, గోపి వీరితోపాటు 100 కుటంబాలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ అబ్బిడి కృష్ణా రెడ్డి, పాక్స్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు జాటావత్ రవి నాయక్ సర్పంచ్లు దాసరి సైదమ్మ నాగయ్య, శంకర్, ఎంపీటీసీ దేవసాని లక్ష్మమ్మ పుల్లారెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు బుడిగాపాక లక్ష్మయ్య, ఉప సర్పంచ్లు బొడ్డుపల్లి చిరంజీవి, మాజీ సర్పంచ్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన పందిరి శ్రీనివాస్

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల పట్టణానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు పందిరి శ్రీనివాస్ బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మునిసిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ నల్గొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

గడప గడపకు 6గ్యారంటీలపై ప్రచారం

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జున సాగర్ నియోజకవర్గం తిరుమలగిరిసాగర్ మండలం ఎర్రచెరువు తండాలో మంగళవారం ఉదయం 7 గంటల నుండి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ 6 గ్యారంటీల పథకాలపై కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం నిర్వహిస్తూన్నాయి. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ లు తారసింగ్-లక్ష్మి, భీలు నాయక్, గ్రామ ఉప సర్పంచ్ రమేష్, హర్జీ, సేవ, బాలాజీ, కోటి, గంగు, రాజు, హనుమా, రామరాజు, వెంకట్, రమేష్, కృష్ణ నాగేశ్వరరావు, పాండు, బాల, రాత్రా, మంగత, వంశీ, నరేష్, రాజేందర్, రాంసింగ్, బబ్లు, పవన్ పాల్గొన్నారు.

నోముల భగత్ తల్లీ, భార్య ప్రచారం

నవతెలంగాణ-హాలియా

హాలియా పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ గెలుపుకోసం అతని తల్లి నోముల లక్ష్మి, భార్య నోముల భవాని మరియు పార్టీ కార్యకర్తలు మంగళవారం ప్రచారం నిర్వహించారు.

పాలకవీడు మండలంపై ఎంపీ ఉత్తమ్ వరాల జల్లు

- దేశం, రాష్ట్రంలో అధికారంలోకి రానున్న కాంగ్రెస్
- స్థానిక ఎమ్మెల్యే అరాచకానికి హద్దే లేదని ఆరోపణ

నవతెలంగాణ-పాలకవీడు

ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకవీడు మండలానికి సోమవారంరాత్రి వచ్చిన కాంగ్రెస్ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వరాల జల్లు కురిపించారు.పాలకవీడులో ఆర్యవైశ్య



భవన నిర్మాణం, మూసీనది పరివాహక గ్రామాలకు లిఫ్టులు, అర్హత కలిగిన ప్రతి వారికి 100 గజాల స్థలంతో పాటు గృహ నిర్మాణానికి రూ.5 లక్షలిస్తామన్నారు.తమ మేనిఫెస్టోలోని ఆరు హామీలను అమలు చేస్తామని, గ్రామ స్థాయి నుండి లబ్ధిదారుల ఎంపికను గుర్తించి, తమ పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీభవన్‌లో ఆన్‌లైన్ చేసి రెడీగా ఉంచుతామన్నారు. వారికి వెంటనే హామీలను అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. తమ పార్టీ దేశానికి, రాష్ట్రానికి ఎన్నో సేవలను అందించిందని నాగార్జునసాగర్, శ్రీశైలం తదితర ప్రాజెక్టులు కట్టి 60,70 ఏండ్లవుతున్నా చెక్కుచెదరలేదన్నారు.రెండేండ్ల కింద కేసీఆర్ కట్టిన కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు పిల్లర్లు కుంగిపోతున్నాయని ధ్వజమెత్తారు.స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తన ఆస్తులను పెంచుకోవడంపై పెట్టిన శ్రద్ధ, నియోజకవర్గ అభివృద్ధిపై పెట్టలేదన్నారు.పదేండ్లలో మండలానికి ఒక్క ఇండ్లు ఇవ్వని ప్రభుత్వం ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని ఓట్లను కొనడానికి వస్తున్నారని ఎద్దేవా చేశారు. తాను గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉండి ఇందిరమ్మ ఇళ్లు అనేకంగా ఇచ్చిన ఘనత మాకే ఉందన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని తమ కార్యకర్తలను హింసించి, అరాచక రాజకీయం చేస్తున్న శానంపూడి, ప్రజలను మభ్యపెడుతున్న కేసీఆర్ పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోతుందని జోస్యం చెప్పారు.మండలంలోని గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లపవన్ అనుచరులు, అలింగాపురం గ్రామానికి చెందిన 30 మంది దళితులు స్థానిక నాయకుడు అంది రామకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీ సమక్షంలో పార్టీలో చేరారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేరున జాన్‌పహాడ్ దర్గాలో ప్రత్యేక పూజలు చేయించిన మండల నాయకత్వం దర్గా ముజవర్‌తో విజయానికి సెంటిమెంట్‌గా భావించే తలపాగా, జట్టి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు, ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్, జెడ్పీటీసీ బుజ్జిమోతీలాల్‌నాయక్, జితేందర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్, ఎంపీటీసీలు విజయవెంకట్, మీసాల ఉపేందర్,పార్టీ మండల యూత్ నాయకుడు తీగల శేషిరెడ్డి,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నర్సింహ, సర్పంచులు నర్సింహ, కృష్ణానాయక్, అందె రాజు, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, మట్టారెడ్డి పాల్గొన్నారు.

'అభివృద్ధిలో రాష్ట్రం దేశానికే ఆదర్శం'

నవతెలంగాణ-తుంగతుర్తి

అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే తలమానికంగా తీర్చిదిద్దిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని ఆ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.మంగళవారం మండల పరిధిలోని సంగెం, గుడితండా, కేశవాపురం, కొట్టిపర్తి, అన్నారం గ్రామాల్లో గడపగడపకు సంక్షేమ అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పిస్తూ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్‌కు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ సారథ్యంలో మరోమారు బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.ఈ 9 ఏండ్లలో సాధించిన అభివృద్ధి గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు.గాదరితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బూత్ఇన్‌చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





కాంగ్రెస్,బీఆర్ఎస్‌ల మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తా

- ఏఐఎఫ్‌బీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్లరఘు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కాంగ్రెస్,బీఆర్ఎస్‌ల మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని ఏఐఎఫ్‌బీ ఎమ్మెల్యే అభ్యర్థి పిలుట్ల రఘు అన్నారు.మంగళవారం పట్టణంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ ప్రాంత నివాసిగా నియోజకవర్గంలో ఉన్న సమస్యలతో బాగా తెలుసన్నారు.తాను ఎన్నికైన రెండేండ్లలోనే సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానన్నారు.కాంగ్రెస్ స్కామ్‌లు,బీఆర్ఎస్ మోసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.మాయమాటలు, మోసాలతో మరోసారి ప్రజలను మోసం చేయడానికి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శానంపూడి సైదిరెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.వారి మాయమాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు.ప్రజలు ఆలోచించి మంచివైపుకు ఉన్న అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు.తాను కేవలం ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు.తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళ వారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని నెల్లిబండ తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిచ్చునాయక్, రమేష్‌నాయక్, భాస్కర్‌నాయక్‌తో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి,బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కె.శోభన్‌బాబు, మహేశ్వరం సందీప్ నేత, నాని, శ్రీను పాల్గొన్నారు.



ఓపీఓల ఎన్నికల శిక్షణ వాయిదా

- పోస్టల్ బ్యాలెట్‌కు ఎన్నికల సిబ్బంది దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 8 బుధవారం జరగనున్న ఓపీఓల శిక్షణ వాయిదా పడిందని డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎన్నికల శిక్షణ తేదీలను త్వరలో ప్రకటిస్తారని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈ శిక్షణ వాయిదా వేశామని, ఉపాధ్యాయులంతా గమనించాలని కోరారు.ఎన్నికల విధులు కేటాయించబడిన ఉపాధ్యాయ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకొని వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

పాస్టర్స్ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

పాతర్లపహాడ్ వైకెపీఎం సెంట్రల్ చర్చిలో మండల పాస్టర్ సమావేశం మంగళవారం నిర్వహించారు.మండలఅధ్యక్షునిగా రెవరెండ్‌డాక్టర్ జి.శాంతయ్యను ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా బానోత్ సుధాకర్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ జలగం జేమ్స్, గౌరవ అధ్యక్షులుగా రెవరెండ్ టి.రవీందర్, జాయింట్ సెక్రెటరీగా పాస్టర్ టి.ప్రవీణ్, ట్రెజరర్ డాక్టర్ పి.మార్కు, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవరెండ్ టి.కిరణ్‌బాబు, ఆర్గనైజర్ డీకం ఫాదర్ ఎస్.యాకుబ్, గౌరవ సలహాదారులు రేవరెన్ వి.మత్తయ్య, రెవరెండ్ బి.మోషెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాస్టర్ వీవీ.బోయాజ్, పాస్టర్ అన్వేష్, పాస్టర్ ప్రభుకుమార్, పాస్టర్ శ్రీకాంత్ ,డాక్టర్ నర్సింహాచారి, సైదానాయక్, జీవన్,బాలు పాల్గొన్నారు.



ఓటు వేయండి..నోట్ ఇవ్వండి

కొంగుపట్టిన వట్టె రేణుక

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్



బీఎస్పీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్ గెలుపు కోసం మంగళ వారం సోలిపేట గ్రామంలో కొంగు పట్టి ఓటు దేవో- నోటు దేవో కార్యక్రమన్ని వట్టె రేణుక యాదవ్ ప్రారంభించగా విశేష స్పందన లభించింది.సోలిపేట గ్రామ బహుజన బిడ్డలమంతా వట్టెజానయ్యను గెలిపించడం కోసం సతీమణి వట్టె రేణుక కొంగు పట్టగా, ఓటుతో పాటు ఎన్నికల ఖర్చుకు ఆర్థిక సహాయం అందజేస్తామని ముక్తకంఠంతో గ్రామస్తులు ముందుకొచ్చారు.గ్రామ ప్రజలు చేతనైనంత సహాయం చేస్తామని, ఏనుగు గుర్తు ఉన్న జానన్న కరపత్రంతో పాటు ఆర్థిక సహాయం చేసి వడి నిప్పి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉగ్గం మల్లికార్జున్, షేక్ నజీర్, మేకలయాదగిరి, రాజుల నాగరాజు, వర్రె జానయ్య, మర్యాదమల్లయ్య, మోదాల సైదులు, అంబటి ఉపేందర్, వర్రె సతీష్, గోట్టేటి సైదులు, గొట్టేటి శంకర్, మోదాల భద్రమ్మ, వర్రె రాధ, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

నేడు జరిగే ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలి

మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బిక్కీబుచ్చయ్యగౌడ్

నవతెలంగాణ-నూతనకల్



బీఆర్ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ బుధవారం మండలపరిధిలోని పలు గ్రామాలలో నిర్వహించే ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బిక్కీ బుచ్చయ్యగౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. నియోజకవర్గంలో గత పాలకుల కాలంలో ఎడారిగా ఉన్న భూములను గోదావరి జలాల ద్వారా సస్యశ్యామలం చేసిన శాసనసభ సభ్యులు కిషోర్‌కుమార్‌ను వరుసగా మూడవసారి కూడా గెలిపించి రాష్ట్రంలో కేసీఆర్‌ను సీఎం చేసే బాధ్యత నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు.కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమఫలితాలే రానున్న ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

'వట్టెజానయ్యయాదవ్‌ను గెలిపించాలి'

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజల కోసం పని చేసే బహుజన బిడ్డ వట్టె జానయ్యయాదవ్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక 45 వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ నిర్వహించిన ప్రచారంలో ఆమె మాట్లాడారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు..నీళ్ళ,నిధులు,నియామకాల పేరుతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకుంటే ఆ నీళ్ళ,నిధులు, నియామకాలు ఎటుపోయాయో బీఆర్ఎస్ నాయకులు ప్రజల ముందు చెప్పాలని డిమాండ్ చేశారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కరించే జానయ్య ఎమ్మెల్యే అయితే ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా ఏకమై ఏనుగు గుర్తుకు ఓటేసి జానన్నను గెలిపించాలని కోరారు.



వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు తూము హనుమంతరావు అన్నారు.మంగళవారం స్థానిక జూనియర్‌కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కార దిశలో ప్రయత్నిస్తున్నామని తెలిపారు.ప్రతి ప్రాథమిక పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుని పోస్టును,ప్రతి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (వ్యాయామ విద్య) పోస్టు ఉండేలాగా అప్గ్రేడేషన్, అర్హత గల స్కూల్ అసిస్టెంట్ (వ్యాయామ విద్య) ఉపాధ్యాయులను జూనియర్ కళాశాలలో పీడీలుగా పదోన్నతి కల్పించుట తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా మన్నారు.ఈ కార్యక్రమంలో టీజీపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాంరెడ్డి,ఉపాధ్యక్షులు ఎస్. రామ్మోహనాచారి, బి.హుస్సేన్, కోశాధికారి బి.రవి, సహాయ కార్యదర్శులు కె.బ్రహ్మారెడ్డి,యం.కోటేశ్వరరావు, ఎస్.వెంకటేశ్వరరావు,కార్యవర్గ సభ్యులు జి.ఉపేందర్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.



కుంభంకు అపూర్వ స్వాగతం

- పూల వర్షంతో, మంగళ హారతులతో స్వాగతం



నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని ఎర్రంబెల్లి, గౌస్ నగర్, తుక్కాపురం గ్రామాలలో మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇంటింటికి పర్యటన కార్యక్రమం నిర్వహించారు. కుంభంకు ఆయా గ్రామాల ప్రజలు పూలవర్షంతో మంగళ హారతులతో అపూర్వ స్వాగతం పలికారు. అంతకు ముందు నమాత్ పెల్లి పూర్ణగిరి సుదర్శన లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయంలో కుంభం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో డప్పు చప్పులు, బాణసంచా పేల్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తుందని, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని వివరించారు. ఈ ప్రాంత సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే ఈనాడు కూడా అసెంబ్లీలో మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. బస్వాపురం నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంలో, ట్రిబుల్ ఆర్ భూములు కోల్పోతున్న రైతులను పరామర్శించకుండా, వారికి బేడీలు చేసిన చరిత్ర స్థానిక ఎమ్మెల్యేకే దక్కిందన్నారు. పెద్దలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అని చెప్పి ఏదో ఒక్కరికి ఇవ్వలేదని, రేషన్ కార్డు, పెన్షన్ కూడా పూర్తిస్థాయిలో ఇవ్వలేదన్నారు. గౌస్ నగర్ తుక్కాపూర్ గ్రామంలో పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో పల్లెర్ల మహేందర్, గడసందుల చందు, జహంగీర్, నల్లమాసు నిఖిల్, నరేష్, బోడపట్ల శివారెడ్డి, పాక దుర్గాప్రసాద్, ఈ కార్యక్రమంలో నాయకులు పీసీసీ కమిటీ సభ్యులు తంగెళ్లపల్లి రవికుమార్, రావి సురేందర్ రెడ్డి, నాయకులు ఏలముల జంగయ్య యాదవ్, మోహన్ రెడ్డి, పెద్దింటి మల్లారెడ్డి, పాక వెంకటేష్ యాదవ్, చిర్క మల్లారెడ్డి గడసందుల కృష్ణ, గడసందుల మధు, పాక మహేష్, భూష బోయిన మహేష్, భాస్కర్, బలరాం, పాక శంకర్, ఎడుమేకల మహేష్, పుట్ట కృష్ణ, నానం కృష్ణ, ఎడ్ల శ్రీనివాస్, చిక్కుల వెంకటేశం, చుక్క స్వామి, వైకుంఠం పాల్గొన్నారు.

బీబీనగర్ టౌన్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

బీబీనగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ జిల్లా చైర్మెన్ కసిరెడ్డి నాగిరెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల టౌన్ అధ్యక్షులు పంజలా పెంటయ్య, బీబీనగర్ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ బీబీనగర్ టం టం భార్గవ్ , బీబీనగర్ వార్డ్ సభ్యులు, మండల నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెంకన్న, మాజీ ఎంపీటీసీ జాంగిర్, బెండ ప్రవీణ్, మహేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ రాజేందర్ నాయక్ , నిఖిల్, వాసుదేవ్, శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ సోమశివ, మహేష్, సతీష్, శరత్, అప్రోజ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కుంభంను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

భూదాన్ పోచంపల్లి: కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని గెలపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు మంగళవారం పట్టణ కేంద్రంలోని 9వ వార్డు కాంగ్రెస్ అధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడాకా వెంకటేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను ప్రజలకు వివరించి మీ అమూల్యమైన ఓటును భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోగా భానుమతి విష్ణు. కూరపాటి బాబు పెండెం పాండు శ్రీనివాసు బై రామాంజనేయులు కీర్తి సంజీవ జింకల కుమార్ అమృతం సిద్దేశ్వర.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఒట్టేసి చెప్పనా... ఓటేస్తానని..

నవతెలంగాణ-బొమ్మలరామారం

గ్రామాల అభివృద్ధి బీ ఆర్ఎస్ తోనే సాధ్యమని, మరోసారి అవకాశం కల్పించి ఆలేర్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీ గెలిపించాలని బొమ్మలరామారం మండలంలోని మల్యాల గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వృద్ధురాలు ఒట్టేసి చెప్పనా ఓటేస్తానని మాట తీసుకున్నారు.

మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే

- కాంగ్రెస్ హామీలు నీటి మూటలు
- 14 సంవత్సరాలు వనవాసం వీడీ సొంత పార్టీకి వచ్చిన
- బీఆర్ఎస్ నాయకుడు జిట్ట బాలకృష్ణారెడ్డి



నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణలో మూడవ సారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీయేనని, నాయకులు సమిష్టిగా కలిసికట్టుగా ఉండి పార్టీ గెలుపు కోసం అందరూ శ్రమించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణా రెడ్డి సూచించారు. మంగళవారంఫామ్ హౌస్ లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబందుల నుంచి రాష్ట్రాన్ని కాపాడలంటే, ఉద్యమకారులు, తెలంగాణ వాదులు ఏకం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. కేసీఆర్ అధికారంలోకి వస్తేనే సబ్బండ వర్గాలకు అభివృద్ధి జరుగుతుందని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్ర లాల్లో ఇంతవరకు అభివృద్ధి నోచుకోలేదని మండిపడ్డారు. 14 ఏండ్ల నుండి ఎన్ని ఆటంకాలు వచ్చినా ఎన్ని సమస్యలు వచ్చినా ఎదుర్కొని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు గుగ్గిపాలు చేసే కుట్ర జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలలో పోరాటం చేసి చనిపోయిన వ్యక్తుల విగ్రహాలు హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టాపించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో బీబీనగర్ నిమ్స్ హ స్పిటల్ నిర్మాణ పనులు పూర్తి చేయకుండా గాలికి వదిలేసారని చెప్పారు. కెసిఆర్ అధికారంలోకి రాగానే బీబీనగర్ నిమ్స్‌పై ప్రత్యేక చొరవ చూపి పూర్తి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ప్రస్తుతం అనేకమంది పేద ప్రజల కుటుంబాలు ఎయిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొంది వ్యాధులను నయం చేసుకుంటున్నారని తెలిపారు. త్వరలోనే మాజీ మంత్రి ఎలిమినేటి ఉమామాదవ రెడ్డి, సీనియర్ నాయకులు చింతల వేంకటేశ్వర రెడ్డి, తనతో పాటు ప్రచారం నిర్వహించి ప్రజల ఆశ్వీరదంతో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని అత్యధిక మేజర్టీతో గెలిపిస్తామన్నారు.

మళ్లీ కేసీఆర్ వస్తేనే అభివృద్ధి

- ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్రంలో కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగుతాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డులలో ప్రగతి యాత్ర భాగంగా నిర్వహించారు ఆయా వార్డులలో మహిళలు ముందుకు వచ్చి తిలకం దిద్ది స్వాగతం పలికారు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో ఇప్పటికి 856 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. రూ.28 కోట్లతో ప్రభుత్వ పాఠశాలలో మెరుగుపరిచామని తెలిపారు. పట్టణంలో 511 కోట్లతో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. పట్టణంలో రోడ్లు డ్రైనేజీ వీధి దీపాలు ఏర్పాటు చేసి సుందరంగా తీర్చి దిద్దానన్నారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలన్నారు మరోసారి అవకాశం కల్పిస్తే పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు నాయకులు అన్న భీమోజి నాగార్జున మన్యం లింగారెడ్డి సాదినేని స్రవంతి శ్రీనివాస్ ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ, పశ్య శ్రీనివాస్ రెడ్డి, సోమ సుందర్ తదితరులు పాల్గొన్నారు.



బీర్ల ఐలయ్య గెలుపునకు సీపీఐ కృషి :గోద శ్రీరాములు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపుకోసం సీపీఐ కృషి చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు తెలిపారు.మంగళవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ సీపీఐ పోతుల భాగంగా ఆలేర్ నియోజకవర్గంలో ఐలయ్య గెలుపునకు పార్టీ కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా సీపీఐ కార్యాలయానికి వచ్చిన బీర్ల ఐలయ్యను శాలువాతో సన్మానించారు. ఆలేర్ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లేం కృష్ణ,చెక్క వెంకటేష్ ,బండి జంగమ్మ ,కుసుమా హరి చంద్,ఉప్పల ముత్యాలు ,కోశాధికారి పేరబోయిన మహేందర్ ,సిపిఐ మండల కార్యదర్శి లు జిల్లా జానకి రాములు,మాణిక్యం ,చిగుర్ల లింగం ,కనకయ్య ,రామచందర్ , బబ్బురి శ్రీధర్ ,పేరబోయిన బంగారు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు ఎవరు సాటిరారు

- ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ -బీబీనగర్



తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడంలో కేసీఆర్‌కు ఎవరు సాటిరారని బీఆర్ఎస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గుర్రాల దండి, జంపల్లి, నీలా తండా, పెద్దపలుగు తండా, మాదారం, రావిపహాడ్,రావిపహాడ్ తండా,ముగ్దుంపల్లి ,గొల్లగూడెం, నిలంబావి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టిన ఘణత కెసిఆర్ దే అని అన్నారు.దేశంలో ఎక్కడా లేని ప్రజా సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రం లో అమలవుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి యెర్కల సుదాకర్ గౌడ్, జెడ్పీటీసీ గొళి ప్రణిత పింగళ్ రెడ్డి, ఆయ గ్రామల సర్పంచ్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)అభ్యర్థిని గెలిపించండి

నవతెలంగాణ - బీబీనగర్



సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి కొండమడుగు నర్సింహను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని రాఘవాపురం ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యలపై పరిష్కార ధ్యేయంగా పనిచేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్ధులను గెలిపించాలని కోరారు.ప్రజా సమస్యలను శాసనసభలో వినిపించేందుకు అభ్యర్థి సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల బాలయ్య, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యాధర్శి వర్గ సభ్యులు ఎల్లంముల సత్యానారాయణ, కమిటీ సభ్యులు టం టం వెంకటేష్, శాఖ కార్యదర్శి రంజిత్, నాయకులు సహదేవ్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టో అమలు చేసిన ఏకైక పార్టీ దేశంలో బీఆర్ఎస్ మాత్రమే

- భవిష్యత్ తరాల కోసం పనిచేస్తా
- కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకట్లే
- బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలో జరిగిన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. 100కు నూరు శాతం మేనిఫెస్టో అమలు చేసిన ఏకైక పార్టీ దేశంలో బీఆర్ఎస్ మాత్రమేనన్నారు.పదేండ్ల కింద వలసలతో ఆగమైన తెలంగాణలో వలసలను అరికట్టి 30 లక్షల మంది ఇతర రాష్ట్రాల కూలీలకు ఉపాధి ఇచ్చేస్థాయికి చేర్చిన ఘనత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.దేశంలో నేటికీ 30 నుండి 40శాతం ప్రజలు ఒక పూట తిండికే పరిమితమై మిగతా పూటలు పస్తులు ఉంటుంటే, మూడు పూటలా ప్రజలకు తిండి పెడుతున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు.కోటి ఎకరాల భూమి సాగిలోకి తెచ్చి, కోటి 50 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ అవతరించిందన్నారు. జరిగిన పదేండ్ల కాలంలో సూర్యాపేటలో జరిగిన అభివృద్ధి ని ప్రజలు గుర్తించాలని పేర్కొన్నారు.ప్రజల ఆశలు,.ఆశయాల మేరకు పని చేశానన్నారు.ప్రపంచస్థాయి పట్టణాల సరసన సూర్యాపేటను చేర్చడమే తన స్వప్నం అని తెలిపారు.రానున్న ఎన్నికల గురించి మేం ఆలోచించడం లేదని..భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం ఆలోచిస్తున్నామని తెలిపారు.ఆర్టీసీ విలీన ప్రక్రియను నూటికి నూరు శాతం పూర్తి చేసి, పెన్షన్ వర్తింపజేసే విషయాన్ని కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లి అమలయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.

గిరిజనుల గోస తీర్చిన ఘనత కేసీఆర్‌దే

సూర్యాపేటరూరల్: గిరిజనతండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.సూర్యాపేటలో జగదీశ్‌రెడ్డికి మద్దతుగా తండాలకు తండాలు ఏకగ్రీవమవుతున్నాయి.తాజాగా సూర్యాపేటరూరల్ మండలపరిధిలోని రేఖ్యానాయక్‌తండా వాసులు మా బతుకులను బాగు చేసిన జగదీశన్నతోనే మా పయనం అంటూ ఏకగ్రవంగా తీర్మానించారు. గ్రామస్తుల కోరిక మేరకు తండాకు వెళ్లిన ఆయనకు తండావాసులు మంగళహారతులతో స్వాగతం పలికారు.తండాలోని చిన్నారులను, ప్రతిఒక్కర్ని పలకరించిన ఆయన ఆప్యాయంగా ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలు గిరిజనులను ఓటు బ్యాంకుగానే చూశాయే తప్పా, వారి బాగోగులను పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చి గిరిజనులకు ఆత్మగౌరవాన్ని కల్పించిర్ వారి గోస తీర్చారన్నారు.గిరిజన గ్రామాల్లో స్వయంపాలనను అందించిన గొప్ప మనసున్న నేత కేసీఆర్ అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు.తనను తండాకు పిలిచి ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన తండావాసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి.... అభివృద్ధిని కొనసాగిద్దాం

- బీఆర్ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-తిరుమలగిరి



తుంగతుర్తి నియోజకవర్గంలో రాష్ట్ర అధినేత కేసిఆర్ సహకారంతో మునుపెన్నడు లేని విధంగా సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అభివృద్ధి సమృద్ధిగా నిర్వహించి, కాళేశ్వరం జలాలతో తుంగతుర్తి నేలను తడిపి సస్యశ్యామలం చేసుకున్నామని మరోసారి ఆశీర్వదించండి అభివృద్ధిని కొనసాగిద్దామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. తిరుమలగిరి మండలంలో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని తొండ, మర్రికుంటతండా, వెలిశాల,సిద్ది సముద్రం, మొండిచింతతండా, గుండెపురి, బండ్లపల్లి, కేఆర్‌కేతండా, రాఘవపురం, కోట్యానాయక్‌తండా, రాజానాయక్‌తండా, మాలిపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు వీరతిలకం దిద్ది మంగళహారతులతో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, మహిళ కోలాట నృత్యాలు, డప్పు చప్పులతో, బారి ఊరేగింపుతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 14 సంవత్సరాల లో తుంగతుర్తి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు.సమైక్యపాలనలో నియోజక వర్గంలోని తుంగతుర్తి, నూతనకల్, అర్వపల్లి, మండలాలు కక్షలు హత్యలతో రక్తపు టేర్లుపారి ప్రజలందరూ భయబ్రాంతులతో కాలం గడిపేవారని చెప్పారు.ఈ ప్రాంతంలో ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ప్రజలు భయబ్రాంతులకు గురై ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు పోయేవారన్నారు.సాగు తాగునీరు లేక రైతులు పూర్తిగా చెరువులు కుంటలతో పాటు వ్యవసాయ బావులపై ఆధారపడి సాగు చేసేవారని అన్నారు, వచ్చిరాని కరెంటు మూలంగా భూగర్భ జలాలు అడుగంటిపోయి మోటార్లు కాలిపోయి వేసిన పంటలు పండక రైతాంగం అప్పుల ఊబిలో కూరుకు పోయే వారిని చెప్పారు. వేసిన పంటల కోసం తెచ్చిన అప్పులు తీరక రైతన్నలు అప్పుల ఊబిలో కూరుకు పోయి ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వలస పోయే వారని చెప్పారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు గాదరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, జెడ్పీటీసీ దూపటి అంజలిరవీందర్, బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కళ్లెట్లపల్లి శోభన్‌బాబు, పీఏసీఎస్ చైర్మెన్ పాలపు చంద్రశేఖర్, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కందుకూరు లక్ష్మయ్య, మండల నాయకులు తిరుమణి యాదగిరి, మోడపు సురేందర్, సర్పంచులు ధరావత్ దేవానాయక్, ఆకుల వీరయ్య, రవీందర్‌నాయక్, పాక రేణుక వెంకన్న, ఉపసర్పంచ్ జానీ,లకావత్ శ్రీనునాయక్,మెతుకు సోమలక్ష్మీ, అంజయ్య, నాయకులు ప్రవీణ్, నాని, శ్రీను, లింగాలసురేష్, బాబు, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కష్టాలు తీరుతాయి

- ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేనేత కార్మికుల కష్టాలు తీరుతాయని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డు పద్మా నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులను కలిసి వారి సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేనేత కార్మికులను పట్టించుకోవడంలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నూలు, రంగు, రసాయనాలు ధరలు తగ్గించడంతోపాటు సబ్సిడీ ఇస్తుందన్నారు. కార్మికులంతా సంఘటితంగా ఉండి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన వెంట చేనేత పారిశ్రామిక సహకార సంఘం మాజీ చైర్మన్ చిలుకూరి లక్ష్మీనరసయ్య పన్నాల రాఘవరెడ్డి, బ్రహ్మదేవుర రమేష్, దేవులపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో వేముల వీరేశం వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. చేనేత కార్మికుల మగ్గం, తాపీ మేస్త్రీల తాపీ పట్టుకొని పని చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. తనను గెలిపిస్తే కష్టాలు గట్టెక్కిస్తానని హామీ ఇచ్చారు.



మేడిగడ్డ ప్రాజెక్ట్‌లా బీఆర్ఎస్ కూలిపోవడం ఖాయం

- నేను రైతుబంధును ఆపమని చెప్పలే
- కాంగ్రెస్ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

మేడిగడ్డ ప్రాజెక్ట్ ఎలా కూలిపోతుందో.. అదే విధంగా బీఆర్ఎస్ కూలిపోవడం ఖాయమని కాంగ్రెస్ హుజూర్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి,బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బాషబోయిన భాస్కర్ తన అనుచరులతో కలిసి సుమారు 300 మంది కాంగ్రెస్‌లో చేరారు.చేరికలో భాగంగా భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు.డిసెంబర్ మొదటి వారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు.పదేండ్లకాంలో ఎప్పుడు, ఎవరూ చేయనంత అవినీతికి బీఆర్ఎస్ పాల్పడిందన్నారు.నాగార్జున సాగర్ నిర్మాణం చేసి 60 సంవత్సరాలు అవుతుంది.. కుడి,ఎడమకాల్వల నుండి 25 లక్షల ఎకరాల్లో పంటలు పండుతున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముదిరాజ్‌లకు సరైన గౌరవం దక్కడం లేదు ఆవేదన వ్యక్తం చేశారు. కాసులకు కక్కుర్తి పడి నిర్మించిన ప్రాజెక్టులు ఒక్క ఎకరాకు నీళ్లు అందించకుండానే కట్టిన నాలుగు సంవత్సరాలు కాకముందే కూలిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.నేను రైతు బంధుని ఆపమని ఎప్పుడు చెప్పలేదన్నారు.నవంబర్ 10 లోపే అన్ని సంక్షేమ పథకాలకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ సంక్షేమపథకాలు గడపగడపకు తీసుకెళ్లాలని సూచించారు.ముందుగా గ్రామంలోని బాల ఉగ్రనర్సింహాస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఆయన్ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు,సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, నాయకులు ఎర్నేని వెంకటరత్నంబాబు, మహబూబ్ జాని, పీఏసీఎస్ చైర్మెన్ శ్రీనివాసరావు, పందిరి నాగిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు లతీఫ్, మధు తదితరులు పాల్గొన్నారు.



మీకు మీరుగా ఆలోచించండి.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి

- బీఎస్పీలో పిల్లలమర్రి మాజీ సర్పంచ్ లింగస్వామి చేరిక

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి మాజీ సర్పంచ్ సోమగాని లింగస్వామితో పాటు 10, 11,12వ వార్డుల నుంచి 500 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీఎస్పీలో చేరారు.పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్ పార్టీ కండువాను కప్పి బీఎస్పీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జానయ్య యాదవ్ మాట్లాడుతూ పోరాటాలు చేసి, ప్రాణ త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణను, అగ్ర కులాల నాయకులు, పాలన చేస్తూ బహుజనులను, అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.75 ఏండ్లుగా ఓట్లు వేస్తూ బానిసలుగా బతుకుతున్నామన్నారు.దళితబంధు, బీసీబంధు లాంటి పథకాల పేరు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని,చెప్పారని అడిగితే రాత్రికి రాత్రే 75 కేసులు పెట్టిన ఘనత గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి దక్కుతుందన్నారు.కేసులు పెట్టి మూడోసారి అధికారంలోకి రావాలనుకున్న జగదీశ్‌రెడ్డిని ఇక్కడి నుంచి ఓటు రూపంలో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.కెసిఆర్ ప్రభుత్వంలో ఉప్పు, పప్పు రేట్లు పెంచి ,పేదలపై పెను భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం 2000 రూపాయలు ఇచ్చి పెద్ద కొడుకునని చెప్పుకునే కేసీఆర్, ఇంటికొక ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాల కోసం వచ్చిన నిధుల నుంచి రూ.500 కోట్ల అవినీతి జరిగిందన్నారు..రానున్న రోజుల్లో మన పిల్లలు ఉన్నత చదువులతోపాటు ఉద్యోగాలు సాధించాలంటే బహుజన రాజ్యం ఏర్పాటు కావాలని కోరారు.బహుజనులంతా ఎప్పుడు సేవ చేస్తూనే ఉండాలా ? పాలన చేయకూడదని ప్రశ్నించారు.రెడ్డి నాయకుల పాలన నుంచి విముక్తి పొందాలంటే బహుజన వాదాన్ని బలపరిచి ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ సోమగాని లింగస్వామి, చెరుకుపల్లి వెంకటలాలుతో పాటు పీఏసీఎస్ డైరెక్టర్ మామిళ్ల ఎల్లయ్య, వార్డు సభ్యులు గోగుల వెంకన్న, నన్నేపల్లి జగన్, జక్కలి గంగరాజు, నారబోయిన వెంకన్న, బట్టు సైదులు, జెర్రిపోతుల సత్యానారాయణ, దోరపల్లి దేవయ్య, చెరుపల్లి ఎల్లయ్య, లొడంగి మల్లయ్య, వల్లాల యాదగిరి, గుండెబోయిన శ్రీశైలం, వల్లాల మల్లయ్య, టంగుటూరి శంభులింగం, జి.సైదులు, ఎస్‌కె.జానిపాషా, నారబోయిన జాని, ఎర్రంశెట్టి లక్ష్మమ్మ, టంగుటూరి నాగమ్మ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గండూరి రాధిక రమేష్, పాతర్లపాడు సర్పంచ్ కేశబోయిన మల్లయ్య, తుమ్మలపెన్‌పహాడ్ ఎంపీటీసీ ఉప్పుల మల్లయ్యయాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ మామిళ్ల ఎల్లయ్య పాల్గొన్నారు.

మునుగోడులో 'కారు' కూతలు

కూసుకుంట్లకు డిపాజిట్ దక్కనియం
పార్టీకి పట్టిన దరిద్రం పోయింది
సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మునుగోడు నియోజకవర్గంలోనీ బీఆర్ఎస్‌లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా ఒకరిపై ఒకరు 'కారు' కూతలు కూస్తున్నారు. ప్రస్తుత బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సొంత పార్టీ వ్యక్తులపైనే అవిశ్వాసం పెట్టిన దుర్మార్గుడని పేదల భూములను కాజేసాడని,అతని అక్రమ ఆస్తులు,బినామీ ఆస్తులు బయటపెడతామని, ఉప ఎన్నికల్లో గెలిపించి తప్పు చేశామని ,ఈ ఎన్నికల్లో డిపాజిట్ రాకుండా పనిచేస్తామనీ రాజీనామాలు చేసిన ప్రజా ప్రతినిధులు కారు పార్టీ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డికి వాట్సప్ గ్రూపుల ద్వారా హెచ్చరికలు చేశారు. వీరి రాజీనామాలతో పార్టీకి పట్టిన దరిద్రం పోయిందని ఎమ్మెల్యే అభ్యర్థి సన్నిహిత వర్గాలకు చెందిన కార్యకర్తలు,నాయకులు అదే సోషల్ మీడియా వేదికగా ప్రతి ఆరోపణలు చేస్తున్నారు.అంతేకాకుండా టిఆర్ఎస్,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో ప్రజా ప్రతినిధులైన కొంత మంది అసమర్థులు పార్టీలో ఉంటూనే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ పార్టీ,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నీ ఓడగొట్టే ప్రయత్నం చేసారనీ ఆరోపిస్తున్నారు. బీఆర్ఎస్ కల్పించిన పదవులను అడ్డం పెట్టుకొని ప్రజా ఆస్తులను అక్రమ పద్ధతుల ద్వారా కొల్లగొట్టారని ఆరోపిస్తున్నారు.వీళ్ళు చేసే అరాచకాలు,భూ కబ్జాలు,అక్రమ భూ దందాలను ఎమ్మెల్యేగా ఉన్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సపోర్ట్ చేయక పోవడమే నచ్చలేదు అంటున్నారు.అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ పార్టీ,ప్రభాకర్ రెడ్డికి చెడు పేరు తెచ్చే ప్రయత్నం చేశారని విమర్శిస్తున్నారు. అప్రమత్తమైన ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి వీరిని పక్కన పెట్టడం తప్పా అని ప్రశ్నిస్తున్నారు.2022 లో జరిగిన మునుగోడు ఉప ఎలక్షన్లో ఇదే ప్రజాప్రతినిధులు పార్టీ, అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని బ్లాక్ మెయిల్ చేస్తూ పలు విధాలుగా బెదిరింపులకు గురి చేసి ఎంత డబ్బు వసూలు చేశారో ప్రజలకు తెలవదా అని ప్రశ్నిస్తున్నారు.ఈ ఎన్నికల్లోను అదే బెదిరింపులకు పాల్పడతామంటే సహించేది లేదని నిర్మొహమాటంగా చెప్పడమే వీరికి నచ్చలేదనీ,అందుకే రాజీనామాలకు పాల్పడ్డారని పలువురు ఆరోపిస్తున్నారు. వీరు చేసే చెడు పనుల వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని భావించిన కోసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పార్టీకి దూరం పెట్టినట్టు తెలుస్తుంది.బీఆర్ఎస్ పార్టీ గుర్తుతో గెలిచి ఇతర పార్టీలో ఉన్న అభ్యర్థులకు కోవర్టులు గా పనిచేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

డిసెంబర్ 5 వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈనెల 9న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను భారత ఎన్నికల కమిషన్ ద్వారా విడుదల చేసిందని అప్పటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి వచ్చే డిసెంబర్ 5 వ తేదీ వరకు అమలులో ఉంటుందని భువనగిరి రిటర్నింగ్ అధికారి ,ఆర్డీఓ అమరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమయంలో ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ఉన్నచో 94- భువనగిరి రిటర్నింగ్ అధికారి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 089685-298904 నెంబరుకు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన స్వర్ణకారుడు మృతి

నవతెలంగాణ- రామన్నపేట



చేతినిండా పనులు లేక పూట గడవక ఆత్మహత్యకు పాల్పడిన స్వర్ణకారుడు హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. మండలంలోని నిదాన్ పల్లి గ్రామానికి చెందిన అక్కనపల్లి చంద్రమౌళి చారి (50) మండల కేంద్రంలో స్వర్ణకార వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వెండి బంగారం ధరలు పెరగడంతో పాటు కార్పొరేట్ జ్యువలరీ షాపులలో నగల తయారీ జరుగుతుండడంతో పనులు లేక అప్పుల పాలై చేసిన అప్పులు తీర్చే మార్గం లేక మదన పడుతున్న చంద్రమౌళి తాను పనిచేసే షాపులోనే బంగారం పనిలో వినియోగించే తేజాబ్ ను సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారు. చుట్టుపక్క స్వర్ణకారులు గమనించి హుటావుటిన రామన్నపట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం నిమిత్తం వైద్యుల సూచన మేరకు నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడినుండి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందారు. చంద్రమౌళికి భార్య ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. చంద్రమౌళి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని స్వర్ణకార సంఘం మండల అధ్యక్షులు కన్నె కంటి వెంకటేశ్వర చారి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి స్వర్ణకారులను ఆదుకోవాడానికి ఈ సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో విశ్వబ్రాహ్మణ, స్వర్ణకారులను ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా పథకాలు ఏర్పాటు చేసి పొందుపరచాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకుముందు చంద్రమౌళి చారి భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మాజీ సర్పంచ్ ఆకవరం మధుబాబు, జిల్లా కార్యదర్శి చోల్లేటి పాండురంగాచారి, మండల ప్రధాన కార్యదర్శి కాన్జోజు శ్రీనివాసాచారి, పాండురంగా చారి, మారోజు రాఘవాచారి, శుభకోటి శశి కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహను గెలిపిద్దాం

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండమడుగు నరసింహకు ఓట్లు వేసి గెలిపించాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పట్టణంలోని సింగనగూడెంలో ఆ పార్టీ అభ్యర్థి కొండమడుగు నరసింహను గెలిపించాలని కోరుతూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యర్థి నరసింహను ప్రజలు ఆదరించాలని కోరారు.ఈ నెల 9న సీపీఐ(ఎం)తరపున నామినేషన్ వేస్తున్నారని ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతల సత్యనారాయణ, శాఖ కార్యదర్శి చింతల శివ, మన్నె కృష్ణ, ముగ్గు రాములు, పెద్దపూల నరసింహ, మన్నె రాజు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : సీపీఐ(ఎం) భువనగిరి అసెంబ్లీ అభ్యర్థి ని గెలిపించాలని కోరుతూ హనుమాపురం, ముస్త్యాలపల్లి, బస్వాపురం, నందనం గ్రామంలో శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నరసింహ మాట్లాడారు. భువనగిరి మండలానికి చెందిన పార్టీ అభ్యర్థి కొండమడుగు నరసింహ తన చిన్నతనంలో ఎస్ఎఫ్ఐ కమిటీలో సభ్యత్వం తీసుకొని, విద్యార్థుల సమస్యలపై ఎన్నో కార్యక్రమాలు చేస్తూ, ప్రజానాట్యమండలి కళాకారునిగా ఎదుగుతూ భువనగిరి డివిజన్ కార్యదర్శిగా, ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శిగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శిగా అంచలంచలుగా ఎదుగుతూ ప్రస్తుతం రాష్ట్ర కమిటీ సభ్యునిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ ,రాసాల వెంకటేష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సందెల రాజేష్ ,శాఖ కార్యదర్శులు మోటేఎల్లయ్య ,నరాల చంద్రయ్య, కొండాపురం యాదయ్య,కళ్లెం లక్ష్మీ నరసయ్య, ఉడుత విష్ణు,బండి శ్రీను, రాగల రాజేశ్వర్ ,డి .మల్లేష్ ,నాగరాజు ,మధ్య పురం బాల నరసింహ ,మచ్చ భాస్కర్, రామచందర్, రాజు ,రమేష్, సిద్దిరాజు, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

మీడియా పాసులు పొందినవారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు-2023 ను పురస్కరించుకుని ఎన్నికల కమిషన్ ద్వారా మీడియా అథారిటీ పాసులు పొందనున్న మీడియా పర్సన్‌లకు ఈసారి ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎలక్షన్ కమిషన్ వెసులుబాటు కల్పించిందనీ జిల్లా పౌర సంబంధాల అధికారి వెంకటేశ్వర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పొందుటకు నవంబర్ 8 వ తేదీ లోపు సంబంధిత రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఫారం -12 (డీ)లను సమర్పించాలని పేర్కొన్నారు. ఫారం-12 (డి) ద్వారా దరఖాస్తు చేసుకున్న ఎన్నికల పోలింగ్ అథారిటీ పాసులు పోందనున్న మీడియా పర్సన్ లకు పోస్టల్ బ్యాలెట్ జారీచేయనున్నట్టు పేర్కొన్నారు. ఫారం -12 (డీ) దరఖాస్తులు నోడల్ అధికారి, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల నుండి, డీపీఆర్ఓ కార్యాలయం నుండి పొందవచ్చని తెలిపారు. హైదరాబాద్ జిల్లా పరిధిలోని నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగిన మీడియా ప్రతినిధులు జిహెచ్ఎంసి లోని సీపీఆర్ఓ కార్యాలయం లేదా హైదరాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం లో సంప్రదించాలి. రాష్ట్ర స్థాయిలో పోలింగ్ అథారిటీ లెటర్స్ పొందనున్న మీడియా ప్రతినిధులు సెక్రటేరియట్ లోని పబ్లిసిటీ సెల్ ను సంప్రదించాలి. ఎన్నికల సంఘం పోర్టల్ నుండి కూడా ఫారం-22 (డి) ను డౌన్ లోడ్ చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత ఆర్ఓ కార్యాలయానికి వెళ్లి నిర్దేశిత తేదీ , సమయం లోపు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా పోస్టల్ ఓటింగ్ సెంటర్ (పీవీసీ) అందుబాటులో ఉంటుందని తెలిపారు. పూర్తి చేసినఫారం-12 (డి) తో పాటు అక్రెడిటేషన్ కార్డు, ఫోటో ఓటరు గుర్తింపు కార్డు, ఓటరు జాబితా లో సీరియల్ నెంబర్‌తో కూడిన పేజీ ధ్రువ పత్రాలు జత పరిచి అందజేయాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించదల్చిన మీడియా ప్రతినిధులు డీపీఆర్ఓ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

సొంతగూటికి చేరిన చీమల కొండూరు మాజీ సర్పంచ్


నవతెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరి మండలంలోని చీమల కొండూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జీలుగు సతీష్ పవన్ మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి (కాంగ్రెస్ పార్టీ) సొంత గుటికి చేరుకున్నారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కుమార్ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఈసారి భువనగిరి కిలాపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ వైస్ ఎంపీపీ మోడేపు శ్రీనివాస్ గౌడ్, నాయకులు పకీరు కొండల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, రేగు జంగులు, నాయకులు పాల్గొన్నారు.

స్వీట్ హౌస్‌లపై ఆకస్మిక దాడులు

నవతెలంగాణ - భువనగిరి



భువనగిరి పట్టణంలోని స్వీట్ హౌస్ ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ అండ్ సుమన్ కళ్యాణ్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి మంగళవారం అకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వీట్ హౌస్‌ల్లో అపరిశుభ్రత ఎక్కువగా ఉందన్నారు. శుభ్రత పాటించాలని లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి దగ్గర నుండి పలు శాంపుల్స్ స్వీకరించి హైదరాబాదులోని టెస్టింగ్ ల్యాబ్ కు పంపించారు. ఆహార శాంపిల్స్ కల్తీ అని తేలితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ముదిగొండ రాములు పరమర్శించిన గోదా శ్రీరాములు

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి సీపీఐ మండల కార్యదర్శి ముదిగొండ రాములు క్యాన్సర్ తో అనారోగ్యానికి గురికాగా మంగళవారం బస్వాపురంలోని ఆయన గృహానికి వెళ్లి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంఘం కార్యదర్శి బండి జంగమ్మ, ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళెం క్రిష్ణ, గుట్ట మండలం కార్యదర్శి జానకి రాములు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ - భువనగిరి

ఆర్యవైశ్యులకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పూర్తి సహాయ సహకారాలు అందుతాయని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్‌లో ఆయన మాట్లాడారు. వ్యాపార వాణిజ్య అభివృద్ధికి తను చేసిన సహకారాలను గుర్తు చేశారు. మార్కెట్ విస్తరణకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పసుపు నూరి నాగభూషణం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి, రైతు సమన్వయసమితి జిల్లాఅధ్యక్షులు కొలుపులఅమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఎనబోయినఆంజనేయులు, స్థానిక కౌన్సిలర్ స్వాతి, గాదె శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
బుధవారం | నవంబర్ 8, 2023 | www.navatelangana.com

మార్గదర్శకాలు పాటిస్తూ విధులు నిర్వర్తించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎన్నికల విధులను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఎన్నికల ఎన్నికల పరిశీలకులు అజయ్ వి.నాయక్, దీపక్ మిశ్ర, ఆర్. బాలకృష్ణన్, రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో పలు సూచనలు చేశారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అర్వి కర్ణన్ జిల్లా ఎస్పీ అపుర్వా రావు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ నోడల్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలోని ఆరు నియోజకవర్గాల వారిగా సెక్టార్ ఆఫీసర్లు, పోలింగ్ ఆఫీసర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియలో భాగంగా అవసరమైన వాహనాలను సమకూర్చాలని అందుకు తగు వివరాలు తెలియజేయాలని ఆర్టీవోను కోరారు. సంబంధిత వాహనాలకు



జిపిఆర్ఎస్, సీసీ కెమెరాల బిగింపు పై దిశా నిర్దేశం చేశారు. మ్యాన్ పవర్ మేనేజ్మెంట్లో భాగంగా డీఈఓ ను సమగ్ర వివరాలు అందజేయాలన్నారు. అలాగే ఇతర అధికారులకు తమ విధి విధానాలపై మార్గదర్శకాలు చేశారు. ఈ సమావేశంలో నోడల్ ఆఫీసర్ లు, అధికారులు పాల్గొన్నారు.

మిగిలింది..3 రోజులే..!

- **కొనసాగుతున్న నామినేషన్లు**
- **ఉమ్మడి జిల్లాలో 47 నామినేషన్లు దాఖలు**
- **నల్గొండలో నామినేషన్ వేసిన ఎంపీ వెంకట్ రెడ్డి**

నవతెలంగాణ-మిర్యాలగూడ

అసెంబ్లీ ఎన్నికలకు గాను నామినేషన్ల పర్వం కొనసాగుతుంది. మంగళవారం ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 47 నామినేషన్లు దాఖలయ్యాయి.ఇందులో ప్రధానంగా నల్గొండ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. మిగిలిన నియోజకవర్గం ఎక్కడ కూడా నామినేషన్ వేయలేదు. నామినేషన్లకు ఇంకా మూడు రోజులు మాత్రమే గడువు ఉండడంతో ఏదైనా పార్టీల అభ్యర్థులు 8,9, 10 తేదీల్లో నామినేషన్ వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మూడు రోజులు మంచి రోజులు ఉండడం వల్ల పెద్ద ఎత్తున నామినేషన్ దాఖలు అయ్యే అవకాశం కనిపిస్తుంది.

నల్గొండ జిల్లాలో 23 నామినేషన్లు...

నల్గొండ జిల్లా మిర్యాలగూడలో మంగళవారం ఆరు నామినేషన్లు దాఖలు అయ్యాయి. విద్యార్థుల రాజకీయ పార్టీ తరఫున మనోజ్ కుమార్ కుకడాల, స్వతంత్ర అభ్యర్థులుగా తండు అంజయ్య, జిల్లా రవి, సందీప్, తడి ఎల్లయ్య, ధర్మ సమాజ్ పార్టీ తరఫున పగడాల ఎల్లయ్య నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం నాటికి మిర్యాలగూడ నియోజకవర్గం నుండి ఇప్పటివరకు 13 నామినేషన్ దాఖలు అయ్యాయి ఇందులో ఇద్దరు రెండో సెట్ గా నామినేషన్ వేశారు. అంటే 11 మంది ఇప్పటివరకు నామినేషన్ వేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. దేవరకొండలో మంగళవారం ఒక నామినేషన్ కూడా దాఖలు కాలేదు.

నాగార్జున సాగర్ నియోజకవర్గం లో

మంగళవారం నిడమానూరు లో3 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

ఓట విజయ్ (ఇండిపెండెంట్) ధర్మ సమాజ పార్టీ మామిడల సైదయ్య, చిట్టిపోలు సురేందర్ (ఇండిపెండెంట్) గా నామినేషన్ వేశారు. నకిరేకల్ లో ఇండిపెండెంట్గా చెరుకుపల్లి రామలింగయ్య, దైద రవీందర్, గంటెపాక స్వామి, వెంకట స్వామి, బీఎస్పీ నుండి రాణి ప్రియదర్శిని మేడి సోషల్ జస్టిస్ పార్టీ నుండి మోడీ నరేష్, కాంగ్రెస్ తరపున దైద రవీందర్ నామినేషన్లు వేశారు మునుగోడులో స్వతంత్ర అభ్యర్థిగా అరూరి వెంకటేశ్వర్లు యుగ తులసి పార్టీ తరఫున కే శివ కుమార్ నామినేషన్లు వేశారు. నల్గొండ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా జి రాము కాంగ్రెస్ తరపున కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అభ్యర్థిగా సయ్యద్ అఫ్రోజ్, మారం వెంకటరెడ్డి, ధర్మ సమాజ్ పార్టీ నుండి పుల్లెంల శంకరయ్య

సూర్యాపేట జిల్లాలో...22 నామినేషన్లు

జిల్లాలోని సూర్యాపేట నియోజకవర్గంలో మంగళవారం ఏడు నామినేషన్లు దాఖలు అయ్యాయి ప్రజావాణి పార్టీ తరఫున వెంకటేశ్వర్లు లింగిడి, ధర్మ సమాజ్ పార్టీ తరఫున కిరణ్ కుమార్ చెరుకు, అదే పార్టీ తరఫున వీర కుమారి మచ్చ స్వతంత్ర అభ్యర్థిగా మరి నెహ్రమయ్య యుగ తులసి పార్టీ తరఫున గుడిపల్లి మధుకర్ రెడ్డి, బహుజన ముక్తి పార్టీ తరఫున పల్లెటి రమేష్, స్వతంత్ర అభ్యర్థిగా ముప్పాని లింగారెడ్డి లు నామినేషన్ దాఖలు చేశారు. మొత్తం ఏడుగురు మంగళవారం నామినేషన్ వేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో గుడిపాటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ తరఫున స్వతంత్ర అభ్యర్థిగా రెండు నామినేషన్లు వేశారు. ఎం సిపిఐ యూ ఎదుల వీర పాపయ్య, , కొండ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి దేవరకొండ జానయ్య నామినేషన్ వేశారు.

హుజూర్ నగర్ నియోజక వర్గం నుండి గంగిరెడ్డి కోటి రెడ్డి,ఉపేందర్ తండు, జాజుల శ్రీకాంత్ ఇండిపెండెంట్లుగా మూడు నామినేషన్లు వేశారని కోదాడ నియోజక వర్గంలో బెల్లం కొండ నవీన్ ఇండిపెండెంట్, డా. మల్లెబోయిన ఆంజనేయులు ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ నుండి, లింగిడి వెంకటేశ్వర్లు ప్రజావాణి పార్టీ నుండి, పిట్టల సైదులు ఇండిపెండెంట్లుగా, షేక్. అబ్దుల్ మాలిక్ అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుండి రెండు నామినేషన్లు వేశారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో 2 నామినేషన్లు...

జిల్లాలోని భువనగిరి నియోజవర్గంలో భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ తరఫున పల్లెర్ల బిక్షపతి, ప్రజావ్యక్త పార్టీ నుండి ముఖేష్ రేణిగుంట్ల నామినేషన్లు వేశారు. ఆలేరు లో ఒక నామినేషన్ కూడా దాఖలు కాలేదు.

మరో రెండు స్థానాలు ప్రకటించిన సీపీఐ(ఎం)

మొదటిపేజీ తరువాయి...

మునుగోడు సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్నామని చెప్పారు. మాయమాటలు చెప్పే బిజెపి, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీల నాయకులను అసెంబ్లీకి పంపించాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు. నీతి నిజాయితీతో పనిచేసే నాయకులను చట్టసభలకు పంపిస్తే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. నియోజవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

రహస్య మంతనాలు

మొదటిపేజీ తరువాయి...

రహస్యంగా కలిసి ప్రణాళికల రూపొందిస్తూ , తమ పార్టీలోకి రావాలని, కుదరనీ ఎడల తటస్థంగా ఉండాలని, వీలైతే అంతర్గతంగా మద్దతు తెలుపాలని, క్లాస్ షూటింగ్ కు సహకరిస్తే కావలసిన సహాయం చేస్తామని హామీ ఇస్తున్నారు. నమ్మకస్తులకు అవసరమైన ప్యాకేజీలు అందిస్తున్నారు. నామినేషన్ ప్రక్రియ పూర్తవుగానే మరిన్ని వివరాలను అమలు చేసేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎవరికి వాళ్ళ ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఆయా గ్రామాలలోని ప్రధాన, ద్వితీయ, దిగివ స్థాయి నాయకులకు కార్యకర్తలతో ప్రచారం చేసేందుకు వారికి అవసరమైన వాహనాలను సమకూరుస్తూ, భోజన వసతిని కల్పిస్తున్నారు. ఖర్చు ఎంతైనా పర్వాలేదు కానీ ప్రచారం జోరుగా ఉండాలని ఎక్కడా కూడా కార్యకర్తలు తగ్గ వద్దని ఓటర్లను ప్రభావితం చేసేలా ప్రచారం కొనసాగించాలని, మన నిర్వహించే ప్రచారమే మనమే గెలుస్తున్నామని ప్రభావితం చేసేలా ఉండాలని సూచిస్తున్నారు. ఏదిఏమైనా 2023 నవంబర్ ఎన్నికలు పార్టీలో మార్పులు, చేరికలకు వేదిక కానున్నాయి. పుట్టింది పార్టీలోనే గిట్టే వరకు ఇక్కడే ఉంటా అన్నవారు కూడా పార్టీలు మారుతుండడంతో కింది స్థాయి కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు.

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి

మొదటిపేజీ తరువాయి...

మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, నాయకులు దండ అరుణ్‌కుమార్, ఆకుల ధర్మయ్య, గోశిక స్వామి, తడక మోహన్, రాగీరు కృష్ణయ్య, చీరిక సంజీవరెడ్డి, బత్తుల దాసు, ఉష్కాగుల రమేశ్, శ్రీనివాస్, గోశిక కరుణాకర్, తుమ్మల నర్సిరెడ్డి, బొజ్జ బాలయ్య, పిట్టల రాములు, చింతల సుదర్శన్, ఆదిమూలం నందీశ్వర్, ఎర్ర ఊషయ్య, పల్లె మధుకృష్ణ, శివకుమార్, బోయ యాదయ్య, చింతకింది పాండు, చింతకాయల నర్సింహా, పెద్దులు, లాలయ్య పాల్గొన్నారు.

మరో రెండు స్థానాలు ప్రకటించిన సీపీఐ(ఎం)

మొదటిపేజీ తరువాయి...

మునుగోడు సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్నామని చెప్పారు. మాయమాటలు చెప్పే బిజెపి, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీల నాయకులను అసెంబ్లీకి పంపించాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు. నీతి నిజాయితీతో పనిచేసే నాయకులను చట్టసభలకు పంపిస్తే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. నియోజవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

సోషల్ మీడియా ప్రచారంపై గట్టి నిఘా

- **సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రం ప్రారంభం**
- **ఎంసీఎంసీ నుండి అనుమతులు తీసుకోవాలి**
- **కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ఎన్నికలకోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, వార్తలపై గట్టి నిఘా పెంచామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్‌లో జీ-3 రూమ్‌లో సోషల్ మీడియా ట్రాకింగ్‌కేంద్రాన్ని అదనపు కలెక్టర్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు.సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్, ఇన్‌స్టాగామ్, వాట్సప్, యూట్యూబ్, ట్విట్టర్ తదితర సామాజిక మాద్యమాల్లో ప్రచారం ఎక్కువగా వస్తున్నందున ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా సోషల్ మీడియా ఐటమ్స్‌పై ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేస్తూ తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.నియోజక వర్గాల వారీగా పరిశీలన తదుపరి ఆయా నియోజకవర్గాలకు సోషల్ మీడియా వార్తలు, ప్రకటనలు పంపిస్తామన్నారు.ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా ముందుగా అనుమతులు పొందాలని కలెక్టర్ సూచించారు. ఫిర్యాదుల కేంద్రం నుంచి యంత్రాంగం ఇంటర్నెట్ బేస్డ్ మీడియాలలో వచ్చే ఎన్నికల ప్రచారాలపై పర్యవేక్షణ చేస్తామన్నారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై సోషల్ మీడియాలో వచ్చే వాటిని పరిశీలనలో తీసుకొని చర్యలు తీసు కుంటామని తెలిపారు.తదుపరి



మీడియాసెంటర్, ఇంటిగ్రేటడ్ ఎలక్షన్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి చెక్‌పోస్టులలో తనిఖీలు, సంబంధిత రికార్డులు అలాగే మీడియాసెంటర్‌లో చానల్స్ రికార్డింగ్‌ను పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పెయిడ్‌న్యూస్, పెయిడ్‌ఆర్టికల్స్‌పై దిశానిర్దేశం చేశారు.ఎంసీఎంసీ నుండి పత్రికలు, ఛానళ్ల ప్రకటనలుకై అలాగే ఆయా పార్టీ అభ్యర్థులు ప్రకటనలు, పోస్టర్లు, పాంప్లెట్స్‌ల అనుమతులు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ సురేష్,సీపీఓ వెంకటేశ్వర్లు, డీపీఆర్ఓ రమేశ్‌కుమార్,డీఐఈ మల్లేశం, ఏఓ సుదర్శన్‌రెడ్డి, సోషల్ మీడియా ట్రాకింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లు లక్ష్మీ నామినేషన్‌ను జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

ప్రజా పోరాటాల రథసారథి, తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు మల్లు స్వరాజ్యం కోడలు మల్లు లక్ష్మీ ఈనెల 10న సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయబోతున్నందున కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థినిని గెలిపించాలని కోరారు.బీజేపీ, దానిని బలపరిచే పార్టీలను ఓడించాలన్నారు.ఈనెల 30న జరిగే ఎన్నికలు ఈ రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయిస్తాయని తెలిపారు తమ పార్టీ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడంతో పాటు ఈ దేశ రాజ్యాంగాన్ని కాపాడడం కోసం, లౌకిక తత్వాన్ని కాపాడేందుకు కృషి చేస్తుందన్నారు.మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, ప్రతి పేదవాడికి ఇండ్లు, ప్రతి కార్మికుడికి కనీసవేతనం ఇవ్వాలని, రైతులు పండించిన పంటకు మద్దతు ధర అందించాలని పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని తెలిపారు.అంతేగాక కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 46ను రద్దుచేసి నియమకాలు కొనసాగించాలని కోరారు. క్యాలెండర్ ప్రకటించి దాని వెంటనే పూర్తి చేయాలని, నోటిఫికేషన్లు ఉద్యోగాల నియామకం కోసం నిర్వహించే పరీక్షలను రద్దు చేయకుండా ఉండేందుకు పోరాటం చేస్తున్న పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం,అనంత ప్రకాష్, షేక్.యాకుబ్, కోదమగుండ్ల నగేశ్, భూక్యాపాండునాయక్, వి.సైదులు, వెలుపుల వెంకన్న, మండల కార్యదర్శులు పోసనబోయిన హుస్సేన్, సుందర మౌలేశ్వర్‌రెడ్డి, మాలోత్ బాలునాయక్, కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు గడ్డ కమ్యూనిస్టుల అడ్డ

- సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు గడ్డ అంటేనే కమ్యూనిస్టుల అడ్డగా మళ్లీ చరిత్రను పునరావతం చేసే విధంగా ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త కమ్యూనిస్టు అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టులకు కంచుకోటగా పేరుగాంచిన నల్లగొండ ను ఎర్రగొండగా చెప్పుకునే విధంగా మహనీయులు చేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టుల బలం నిరూపించుకునే సమయం ఆసన్నమైందని అన్నారు. కమ్యూనిస్టుల మనోభావాలను దెబ్బ తినే విధంగా ప్రసంగాలు ఇస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పేందుకు కమ్యూనిస్టులు నడుం బిగించి పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. గత పది సంవత్సరాల నుండి కేంద్ర రాష్ట్రాలను పాలిస్తున్న బిజెపి బిఆర్ఎస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయని మండిపడ్డారు. ప్రతి సంవత్సరం నిరుద్యోగుల సమస్యలను తీర్చేందుకు రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి 10 సంవత్సరాలలో 20 కోట్ల నిరుద్యోగుల భర్తీ ఎక్కడ చేశావో చూపించాలని కేంద్ర ప్రభుత్వానికి సవాలు విసిరారు. రైతు రాజ్యం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ పరికరాలను , విత్తనాలను అందించకుండా రైతుబంధు పథకాన్ని అడ్డం పెట్టుకొని రైతులను మోసం చేస్తున్నదని ఆరోపణ చేశారు . ప్రజా సమస్యలను విస్మరించి పాలిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కు.. ఎక్కడ సమస్య ఉంటే అక్కడ అండగా ఉండే కమ్యూనిస్టు పార్టీలకు జరుగుతున్న యుద్ధం అని అన్నారు . ఉమ్మడి నల్గొండ జిల్లాలో మళ్లీ ఎర్రజెండా రాజ్యం కోసం సిపిఎం ప్రకటించిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ప్రత్యర్థులకు దీటుగా గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బండా శ్రీశైలం , మండల కార్యదర్శి మిర్యాల భరత్ , సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు అయితగోని యాదయ్య , నారబోయిన నరసింహ బొందు పెద్ద అంజయ్య, సింగపంగా గౌరయ్య, అంజయ్య , భయ్యా మల్లయ్య , బొందు చిన్న నరసింహ, పగిళ్ల మధు, చిన్న అంజయ్య, దేవగోని రాజు, పగిళ్ల యాదయ్య, బొందు పంతులు నరసింహ, లింగయ్య తదితరులు ఉన్నారు.

యాదగిరి మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

నవతెలంగాణ-అర్వపల్లి



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, మాజీ ఎంపీపీ బొడ్డు గంగులు పెద్ద కుమారుడు యాదగిరి మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు.మంగళవారం మృతుని మృతదేహాన్ని ఆయన సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.మహోత్తరమైన తెలంగాణ సాయుధ రైతాంగపోరాటంలో బొడ్డు గంగులు పాత్ర స్ఫూర్తిదాయకమైందన్నారు.అలాంటి విప్లవ కుటుంబంలో పుట్టి బడుగు,బలహీన వర్గాలందరికీ సీపీఐ(ఎం) ధ్యేయంగా పనిచేస్తూ అసువులు బాసిన బొడ్డు యాదగిరికి పార్టీ సూర్యాపేట జిల్లా కమిటీ తరపున నివాళు లర్పిస్తున్నామన్నారు.ఆయన మృతి చాలా బాధాకరమన్నారు.కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్ష్మీ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, జీఎంపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి వజ్జె వినయ్‌యాదవ్, మండల కమిటీ సభ్యులు సిగ వెంకన్న, నిమ్మనికోటి అబ్బులు,బొడ్డు సైదులు, అరిగె వీరస్వామి, కొండబోయిన భిక్షం, బొడ్డు భిక్షపతి,కొమ్ము విజయ్, సిగ శ్రీను, బింకినేటి వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

మానసికంగా దెబ్బకొట్టేందుకు ప్రయత్నిస్తున్న..

కాంగ్రెస్ ప్రయత్నాలను వమ్ము చేస్తాం

- అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతాం
- ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

కాంగ్రెస్ పార్టీ తనను మానసికంగా దెబ్బతీసేందుకు విశ్వ ప్రయత్నం చేస్తుందని తాను ఆశ మాషి మనిషి ని కాదని ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా భయపడనని ఆలేరు ప్రజల అండతో ముందుకు సాగుతానని బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి



ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని అన్ని వార్డుల్లోనూ ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు తనపై కావాలని ఆరోపణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎంపీపీగా ఉన్ననాటి నుండి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. అభివృద్ధి పనులను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నాయకులు చూస్తున్నారని వారి ఆటలు కొనసాగవన్నారు. సోషల్ మీడియా ద్వారా తనను బదనం చేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య అనవసర మాటలు మానేయాలని ఆయన గెలిస్తే ప్రజలకు ఏం చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.వ్యక్తిగత ఆరోపణలు తనపై చేయడం మానుకోవాలని హితువు పలికారు. లేనిపక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.తాను మహిళా అని కూడా చూడకుండా ఏకవచనంతో మాట్లాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.తనకు పది బంగ్లాలు ఉన్నాయని అబద్ధం ప్రచారం చేస్తున్నాడని ఎక్కడెక్కడ బంగ్లాలు ఉన్నాయో చూపెట్టాలని డిమాండ్ చేశారు.తనను ఎమ్మెల్యే గెలిపిస్తేకార్లు కొనుక్కున్నానని ఈసారి గెలిపిస్తే విమానం కొనుక్కుంటుందని మాట్లాడుతున్నారని తన ఎమ్మెల్యేగా ఉండి కార్లు కొనుక్కోవడం తప్పు అని ప్రశ్నించారు.ఆయనకు ఏ పదవి లేకుండా అన్ని కార్లు ఎలా కొన్నాడో చెప్పాలని డిమాండ్ చేశారు.తన భర్త న్యాయంగా రియల్ ఎస్టేట్ చేసి సంపాదించారని అసైన్డ్ భూములు ఆక్రమించలేదని ఒకే భూమిని నాలుగు సార్లు రిజిస్ట్రేషన్ చేయలేదని ఐలయ్య ను ఉద్దేశించి అన్నారు.ఆయన వలే ఆక్రమంగా సంపాదిస్తే హెలికాప్టర్ కాదు ఎయిర్ పోర్ట్ కొంటానని ఎద్దేవా చేశారు.తనకు అవినీతి సొమ్ము వద్దని న్యాయంగా మాత్రమే బతుకుతానని తెలిపారు.తను ఎప్పుడూ నీతిమాలిన పనులు చేయనని ఎక్కడ కమిషన్ తీసుకున్న చరిత్ర కూడా నాకు లేదన్నారు. ఆలేరు ప్రజలు తనను ఆదరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకయ్య పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ కౌన్సిలర్లు బూడిద సురేందర్ తాళ్లపల్లి నాగరాజు ఆవుల మమత నాయకులు పేరబోయిన సత్యనారాయణ ముఖ్యర్ల సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి బీఆర్ఎస్



ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని నాయీబ్రాహ్మణ సంఘం భవనంలో ఆ సంఘ ం జిల్లా అధ్యక్షులు ఆలేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు.కేసీఆర్ నాయీబ్రాహ్మణుల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌తో పాటు ఆధునిక దోబీఘాట్లు, బీసీరుణాలు ఒక్కొక్కరికి రూ.లక్ష అందజేసి వారి సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు.కేవలం ఎన్నికల కోసమే వచ్చే ఇతర పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు.ఎవరెన్ని కుట్రలు పన్నినా తాను భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని దీమా వ్యక్తం చేశారు.అనంతరం వంద కుటుంబాలు కాంగ్రెస్‌కు రాజీనామా చేసి మల్లయ్యయాదవ్ సమక్షంలో గులాబీకండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా ఆయన్ను గజమాలతో సన్మానించారు.ఈ సమావేశంలో యానియన్ అధ్యక్షులు శ్రీరాముల నగేష్, అక్కినపల్లి శ్రీనివాస్, ఆలేటిగోపి, మార్కాపురం శంకర్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బైండోవర్ అతిక్రమణ.. రూ.లక్ష జరిమానా

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్నికల సందర్భంగా బైండోవర్ చేసిన రౌడీషీటర్ కొండలు ఆ నిబంధనలను అతిక్రమించడంతో లక్ష రూపాయల జరిమానా విధించారు. పట్టణానికి చెందిన ఇంజమూరి కొండల్‌కు మిర్యాలగూడ తాసిల్దార్ హరిబాబు రూ లక్ష జరిమానా విధించినట్లు ఒకటో పట్టణ సిఐ రాఘవేందర్ తెలిపారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన నిందితుడు ఇంజమూరి కొండల్‌ను తాసిల్దార్ ఎదుట మరోసారి బైండోవర్ చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత గాంధీనగర్‌కు చెందిన రౌడీషీటర్ కొండలను తాసిల్దార్ ఎదుట ఒకటో పట్టణంలో సాయి అనే యువకుడిపై దాడి చేసి గాయపరిచాడని సాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బైండోవర్ అతిక్రమించినందుకు లక్ష రూపాయలు జరిమాన పక్షాన రోజుల్లో చెల్లించాలని గడు విధించామని ఆ మేరకు మంగళవారం జరిమానా చెల్లించినట్లు తెలిపారు. బైండోవర్ను ఎవరు అతిక్రమించినా కఠిన చర్య తీసుకుంటామని సిఐ రాఘవేందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివతేజ, ఆర్ఐ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్లు

- 8న కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్
- 9న సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నర్సింహా
- బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

బుధవారం నుండి భువనగిరి నియోజకవర్గం ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేయనున్నారు. ఈనెల 8న కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి హైదరాబాదులోని పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి భువనగిరికి చేరుకొని స్థానిక దేవాలయాల్లో, దర్గాలలో, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి నామినేషన్ దాఖలు చేయనున్నారు. 9న సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహ, స్థానిక రైల్వే స్టేషన్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు బైకు ర్యాలీ ద్వారా ప్రదర్శన నిర్వహించనున్నారు. అనంతరం నామినేషన్ దాఖలు చేయనున్నారు . అదేరోజు బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి ప్రదర్శన నిర్వహించి నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఇప్పటికే పైళ్ల శేఖర్ రెడ్డి రెండు సెట్లు రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్‌తో, బీఆర్ఎస్ నాయకుడు పాండరితో దాఖలు చేయించారు. భువనగిరి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేయనున్నారు. వీరుగాక స్థానికంగా రిజిస్టర్ అయిన కొన్ని పార్టీల పేర్లతో మరికొందరు పోటీ చేయనున్నారు.



బీసీ సామాజికవర్గం ఎటు వైపు ?

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ఆత్మకూర్ఎస్ మండలం తొలుత తుంగతుర్తి నియోజకవర్గంలో ఉండేది. ప్రస్తుతం సూర్యాపేట నియోజకవర్గంలో ఉంది.ఆత్మకూర్ ఎస్ మండలం చాలా చైతన్యవంతమైన మండలం.ఈ మండలంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న ఎంతోమంది పోరాట యోధులున్నారు.మండలంలోని పాత సూర్యాపేట, ఆత్మకూరుఎస్, నెమ్మికల్, ఏపూరు, పాతర్లపాడు,ఇస్తాలపురం, మరికొన్ని గ్రామాలలో రైతాంగ సాయుధ పోరాటం చేసిన కమ్యూనిస్టు యోధులు ఉన్నారు.గ్రామాలలో రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన వారూ ఉన్నారు. మొదటగా ఈ మండలంలో కమ్యూనిస్టుల ప్రభావం ఎక్కువగా ఉంది.తర్వాత కాంగ్రెస్ తర్వాత 2014 ఎన్నికల్లో 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎక్కువ మెజార్టీ ఓట్లు సాధించింది. బహుజనవాదం, బహుజన నినాదంతో బరిలో దిగిన వట్టె జానయ్యయాదవ్ ఇటీవల కాలంలో పాతర్లపహాడ్ సర్పంచ్ తుమ్మలపెన్‌పహాడ్ ఎంపీటీసీ ఇస్తాలపురం ఎంపీటీసీలు అధికార పార్టీకి రాజీనామా చేసి జానయ్యయాదవ్ సమక్షంలో బీఎస్పీలో చేరారు. మండలంలో యాదవ సామాజిక వర్గంలో ఎక్కువశాతం ఓట్లు ఉన్నాయి. యాదవ సామాజిక వర్గానికి చెందిన యువకులు బీఎస్పీలో చేరారు.ఇంకా ఎక్కువ సంఖ్యలో చేరే అవకాశాలు ఉన్నాయి.ఈ సామాజిక వర్గంతో పాటు ఇతర బీసీ సామాజిక వర్గాల ఓట్లు అధికంగానే ఉన్నాయి.బీఎస్పీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వట్టెజానయ్యయాదవ్‌కు బహుజనవాదం కలిసొచ్చేనా?బహుజనులందరూ ఏకమై బహుజనవాదానికి ఓట్లు వేస్తారా ఏమో మరి వేచిచూడాలి.

బీఆర్ఎస్,కాంగ్రెస్‌లను ఓడించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

నవంబర్ 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించాలని బీజేపీ తుంగతుర్తి ఎమ్మెల్యేఅభ్యర్థికడియం రామచంద్రయ్య కోరారు. మంగళవారం నాగారం మండల కేంద్రంతో పాటు వర్ధమానుకోట గ్రామంలో బీజేపీ ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రజల ఉద్దేశించి ప్రసంగించారు. తుంగతుర్తి గడ్డపైన కాషాయిజెండాను ఎగురవేయడానికి ముందుకు రావాలన్నారు.తుంగతుర్తి నియోజకవర్గంలో ఇసుక మాఫియా భూదందా దాడులు. అవినీతికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో స్వచ్ఛమైన పాలన అందించేందుకు తాను ముందుకొచ్చానని తెలిపారు.9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో అవినీతి,అక్రమాలతో పాటు ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు ఇప్పటికే నియోజకవర్గంలో బిక్కేరు వాగు నుండి ప్రతిరోజు వందలాది లారీలలో ఇసుకను తరలిస్తున్నా వాటిని అడ్డుకోవడంలో స్థానిక శాసనసభ్యులు గాదరి కిషోర్



కుమార్ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.పరోక్షంగా ఇసుక మాఫియాకు సహకరిస్తూ రైతుల జీవితాలతో చెలగాటమాడుతూ కోట్లాది రూపాయల ఆస్తులను సంపాదించారని ఆరోపించారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తనకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు కడియం కల్యాణ్‌చందర్, నాగారం మండల శాఖ అధ్యక్షులు మొల్కపురి చిరంజీవి ,నర్సింగ్ వెంకన్న, మహేందర్, కొమురెల్లి, సోమేష్, రమేష్, కిరణ్, సైదులు.తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఊపందుకోనున్న నామినేషన్లు

- నేడు బీఎస్పీ అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్ నామినేషన్
- 9వ తేదీన జగదీశ్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి,10వ తేదీన పటేల్ రమేశ్‌రెడ్డి,సంకినేని వేయనున్న నామినేషన్లు

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట నుంచి పోటీ చేయనున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు నేటి నుండి వరుసగా నామినేషన్లు వేయడానికి సిద్ధపడుతున్నారు.ప్రధానంగా అభ్యర్థులు తమ జాతకాల ప్రకారం తీది, సమయం, మంచి ఘడియలు చూసుకొని నామినేషన్ వేయడానికి ముహుర్తాలు చూసుకున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే బీఎస్పీ అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్ నేడు నామినేషన్ దాఖలు చేయనున్నారు.అయ్యప్ప స్వామికి చెందిన బుధవారంను సెంటిమెంట్‌గా భావించిన జానయ్య నామినేషన్ సెట్ ను వేయనున్నారు.ఎన్నికల నిబంధనల మేరకు ర్యాలీతో నామినేషన్ వేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.అదేవిధంగా విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థిగా 9 వ తేదీన ఏకాదశిని పురస్కరించుకుని నామినేషన్ వేయనున్నారు.జాతకంతో పాటు ఘడియలు చూసుకొని నామినేషన్ దాఖలు చేయనున్నారు.ఇక కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కూడా 9 వ తేదీనే నామినేషన్ దాఖలు చేస్తున్నారు. నామినేషన్‌కు ప్రతి ఒక్కరూ హాజరుకావాలంటూ ఈ మేరకు ఆయన అభిమానులు సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు చేస్తున్నారు.భారీ ర్యాలీ నిర్వహించే అవకాశం ఉంది.అదేవిధంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా 10 వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారు.బీజేపీ నుండి సంకినేని వెంకటేశ్వర్‌రావు కూడా 10 వ తేదీన నామినేషన్ వేసే అవకాశం ఉంది.ఇక నేటి నుండి నాయకుల నామినేషన్ల హడావుడితో జిల్లా కేంద్రం హోరెత్తనున్నది. ఇదిగాక చివరి పదో తేదీ వరకు బీఫామ్‌లను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.

అదును కోసం ఎదురుచూస్తున్న రాజకీయ నాయకులు

- కాంగ్రెస్ అభ్యర్థి పేరు ప్రకటించగానే మారనున్న రాజకీయ సమీకరణాలు
- కులసంఘాల నాయకులను మచ్చిక చేసుకునే పనిలో నాయకులు

నవతెలంగాణ-చివ్వెంల

2023 ఎన్నికలతో సూర్యాపేట నియోజకవర్గం పరిధిలోని చివ్వెంల మండలంలో అత్యధికంగా గిరిజన ఓట్లు ఉంటాయి.నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో మండలంలో రాజకీయ రంగులు మారుతున్నాయి. లీడర్లంతా రోజుకో తీరుగా మారుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.నాయకులు వారి వారి స్థాయిలను బట్టి రేట్లు ఫిక్స్ చేసుకొని మారడానికి సిద్ధంగా ఉన్నారని, ఎన్నికలలో లబ్ది పొందేందుకు రాజకీయ పార్టీలు వలసలను ప్రోత్సహిస్తున్నాయి. ఇదే అదునుగా స్థానిక నాయకులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక నాయకుల ఓట్ల సంఖ్యను బట్టి రాజకీయ పార్టీలు రేటు ఫిక్స్ చేస్తున్నాయి.ఏ పార్టీ నుంచి ఎక్కువ పైసలు వస్తే ఆ పార్టీలో చేరేందుకు లీడర్లు సిద్ధంగా ఉంటున్నారు. ఇప్పటికే కొంతమంది పార్టీలు, మారారు. మరికొంత మంది నాయకులు గోడమీద పిల్లిలాగా అదును కోసం చూస్తున్నారు.డబ్బులు తీసుకుంటే ఆ నాయకులు చివరి వరకు తమ వెంటే ఉంటారనే నమ్మకం పార్టీలకు కలగడం లేదు.

కారు, కమలం, ఏనుగు స్పీడ్

ప్రచారం మొదలు పెట్టని కాంగ్రెస్

మండలంలో బీఆర్ఎస్,బీజేపీ, బీఎస్పీ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఆయా పార్టీల్లో చేరికలు ఊపందుకున్నాయి.బీఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి జగదీశ్‌రెడ్డి వివిధ కార్యక్రమాలతో ఓటర్లను ఆకట్టుకునే పనిలో పడ్డారు.క్యాడర్ చేజారకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తనను గెలిపిస్తాయని ధీమాతో ఉన్నారు. బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు ఇప్పటికే మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ తనకు ఓటేసి గెలిపించాలని జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. 9 సంవత్సరాలు మంత్రి జగదీశ్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా ఉన్న డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్ బీఎస్పీ అభ్యర్థిగా బరిలో నిలవడం బహుజనవాదాన్ని భుజాన ఎత్తుకొని ప్రజల్లోకి వెళ్తుండడం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలందరూ ఏకమై బహుజనరాజ్యాధికారం కోసం బీఎస్పీని గెలిపించాలని ముందుకెళ్తుండడం అధికార బీఆర్ఎస్‌కు మింగుడు పడడం లేదు.మండలంలోని వివిధ గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులను కార్యకర్తలను బీఎస్పీ పార్టీలోకి ఆహ్వానిస్తూ గ్రామగ్రామాన ఆ పార్టీ కార్యాలయాలను ప్రారంభిస్తూ వివిధ కులసంఘాల నాయకులతో అంతర్గతంగా చర్చలు జరుపుతూ గెలుపే లక్ష్యంగా ముందుకెళుతున్నారు.కాంగ్రెస్ నుంచి ఇంతవరకు అభ్యర్థిని ప్రకటించకపోవడంతో సీనియర్ నాయకులు మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి,టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్య అనుచరుడు పటేల్ రమేశ్‌రెడ్డి టికెట్ తనకంటే తనకని తమ కార్యకర్తలకు చెప్పుకుంటున్నారు. వారిద్దరి మధ్య తీవ్రమైన పోటీ ఉండడంతో కాంగ్రెస్ కార్యకర్తలు టికెట్ ఎవరికి వస్తుందా అని ఆసక్తితో ఎదురుచూస్తున్నారు.ఎవరు ఎప్పటి వరకు ఉంటారో.... ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో చేరుతారో తమ పార్టీలో చేరిన లీడర్లు చివరి వరకు ఉంటారో పోతారో కూడా ప్రధాన పార్టీల లీడర్లకు అంతుచిక్కడం లేదు.వచ్చిన వాళ్లకు వచ్చినట్లు పార్టీ కండువాలు కప్పి తమ వాళ్ళుగా ముద్ర వేస్తున్నప్పటికీ, తర్వాత చాలామంది మళ్ళీ పక్క పార్టీల వైపు చూస్తుండడం కలవరపెడుతున్నది.

కులాల ఓటర్లపై ప్రత్యేకఫోకస్

మండలంలోని ఏ గ్రామంలో ఏ కులం ఓటర్లు ఎంత మంది ఉన్నారో గుర్తించి, దాని ప్రకారం ఆ కులానికి చెందిన కుల నాయకులతో మీటింగులు పెట్టి, మంతనాలు జరిపి వారి అవసరాలకు అనుగుణంగా హామీలు ఇచ్చే పనిలో నిమగ్నమయ్యారు.

బీఆర్ఎస్‌కు నిరుద్యోగుల సెగ

అధికార బీఆర్ఎస్‌కు నిరుద్యోగుల సెగ తగిలి అవకాశం ఉంది.ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని



ఇవ్వకపోవడమే కాక వివిధ ప్రభుత్వ నోటిఫికేషన్లు వేసి మళ్లీ వాటిని రద్దు చేయడం తల్లిదండ్రులను వదిలి కష్టపడి ఉద్యోగం సంపాదించుకోవాలని, కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకున్నప్పటికీ ప్రభుత్వం పరీక్షలు నిర్వహించడం లీకేజీలు చేయడం మళ్లీ వాటిని రద్దు చేయడం నిరుద్యోగ యువతను బాగా కలిచివేసింది. 2023 ఎన్నికలలో బీఆర్ఎస్‌కు నిరుద్యోగులతో పాటు, ఉద్యోగస్తులు కూడా తమ జీతాలు ఎప్పుడు వస్తున్నాయో అర్థం కాని పరిస్థితిలో ఉన్నందున వారంతా ఆ పార్టీకి ఓటు వేయడానికి సుముఖంగా లేరు.

బిల్లుల కోసం ఎదురుచూస్తున్న నాయకులు ప్రజా ప్రతినిధులు

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, కాంట్రాక్టర్లు పెండింగ్‌లో ఉన్న తమ బిల్లును ఎప్పుడూ మంజూరు అవుతాయో అని ఆశతో ఎదురు చూడడమే గాక అధికార బీఆర్ఎస్ నుండి ఇతర పార్టీలోకి వెళితే తమ బిల్లులు ఎక్కడ ఆగిపోతాయనే భయంతో బీఆర్ఎస్ ప్రజాప్రజాప్రతినిధులు, నాయకులు సందిగ్ధంలో ఉన్నారు. చేసిన పనులకు బిల్లులు రాక అప్పులు పేరుకు పోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీలో నాయకులుగా చలామణి అవుతున్నాం కానీ అప్పుల ఊబిలో కూరుకుపోయామని అనుచరులతో చెప్పుకొని తమ బాధను వ్యక్త పరుస్తున్నారు.ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కాంట్రాక్టర్లను ఇంత బాధ పెట్టింది తాము చూడలేదని వాపోతున్నారు.పనులు చేయాలంటేనే భయమేస్తుందని వాపోతున్నారు.

అయోమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు

- నిరాశ నిస్పృహలో కాంగ్రెస్ కార్యకర్తలు
- అభ్యర్థి ఎవరో ప్రకటించకపోవడంతో వేరే పార్టీ వైపు వెళ్లే ఆలోచనలో కార్యకర్తలు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

నవంబర్ 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు పోలింగ్ జరుగుతున్న విషయం విధితమే. సమయం సమీపిస్తున్న కొద్దీ కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది సూర్యాపేట నియోజకవర్గంలో అభ్యర్థి ఎవరు ప్రకటించ కపోవడం అయో మయంలో కాంగ్రెస్ కార్య కర్తలు ఉన్నారు. ఆత్మకూరు ఎస్ మండలంలోని 30 గ్రామ పంచాయితీలలో అన్ని గ్రామాలలో కాంగ్రెస్‌కు బలమైన ఓటుబ్యాంకు ఉంది.కానీ సూర్యాపేట నియోజకవర్గం టికెట్ దామోదర్‌రెడ్డికి కా లేక పటేల్‌రమేశ్‌రెడ్డికి వచ్చేనా అనే అయోమయంలో కార్యకర్తలు ఉన్నారు. దామోదర్‌రెడ్డికి మండలంలోని క్యాడర్ ఉంది.పటేల్ రమేష్‌రెడ్డికి కూడా పాత స్నేహ సంబంధాలతో క్యాడర్ ఉన్నది.



ఎవరికి వారే తమ వర్గం వారికే టికెట్ వచ్చిందంటూ గ్రామాల్లో ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కానీ అయోమయంలో పార్టీ కార్యకర్తలు ఉన్నారు. ఇద్దరూ ఎమ్మెల్యే అభ్యర్థుల రేసులో ఉండడం వలన వీరి మధ్య సఖ్యత కుదరకపోవడంతో ప్రతి గ్రామంలో ఒక వర్గానికి గ్రామ శాఖ అధ్యక్షులు,మరొక వర్గానికి గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ శాఖలు అధ్యక్షులు మండలాధ్యక్షులు ఇద్దరు ఉన్నారు.గతంలో పటేల్ రమేష్ రెడ్డి నిర్వహించిన పల్లెనిద్రలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు.రమేశ్‌రెడ్డి వర్గీయులు మాత్రమే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దామోదర్‌రెడ్డి పర్యటన చేస్తే దామోదర్‌రెడ్డి వర్గీయులు మాత్రమే భాగస్వాములవుతున్నారు. అభ్యర్థిని ప్రకటించకపోవడంతో వేరే పార్టీకి కార్యకర్తలు వెళ్లే అవకాశాలు కనబడుతున్నాయి. మండలంలో బలమైన ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ అభ్యర్థి ఎవరైనా గ్రామాల్లో బలమైన ఓట్లు ఉన్నప్పటికీ వాటిని ఐక్యం చేసుకొని గెలుపునకు కారకులవుతారో లేక వర్గ విభేదాల వలన ఎదుటి అభ్యర్థి గెలుపునకు కారకులవుతారో వేచి చూడాల్సి ఉంది.బహుజన నినాదంతో బీసీ సామాజికవర్గాలకు చెందిన ఓటు బ్యాంక్ ఉండడంతో బీసీలు కాంగ్రెస్‌లో వర్గవిభేదాల వల్ల బీసీ నినాదం వైపు ఆలోచిస్తున్నారు.కాంగ్రెస్ టికెట్ ప్రకటనపై జరిగే పరిణామాలపై వేచి చూడాల్సి ఉంది.

కాంగ్రెస్‌లో నరాలు తెగే ఉత్కంఠ,టికెట్ ఎవరికో?

- ఆర్డీర్, పటేల్‌ల మధ్య టికెట్ దోబూచులాట
- ప్రకటనలో నెలకొన్న జాప్యం
- అభ్యర్థికి డైరెక్టుగా బీఫామ్ సబ్‌మిట్ ...!
- టికెట్ ఎవరికిచ్చినా రెబల్ బెడద తప్పదా
- ఇండిపెండెంట్ అభ్యర్థిగా గుడిపాటి నర్సయ్య నామినేషన్





నవతెలంగాణ-సూర్యాపేట

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మూడు దఫాలుగా అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ ప్రకటించినా అందులో సూర్యాపేట లేకపోవడంతో జిల్లాలోని ప్రతి ఒక్కరిలో నరాలు తెగే ఉత్కంఠ ఏర్పడింది. దీంతో ఆశావహుల్లో టికెట్ల పోరు తారాస్థాయికి చేరుకుంది.ఈ క్రమంలో సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల టికెట్ల ప్రకటన రాష్ట్రంలో ఉత్కంఠగా మారింది.సూర్యాపేటలో మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి ఫ్రెండ్ పటేల్ రమేశ్‌రెడ్డిల మధ్యకొన్నిరోజులుగా తీవ్రస్థాయిలో టికెట్ పోరు నడుస్తున్న విషయం తెల్సిందే.అదేవిధంగా తుంగతుర్తి నుండి 23 మంది టికెట్ ఆశిస్తున్న నేపథ్యంలో ఈ రెండు నియోజకవర్గాలకు అభ్యర్థుల ఎంపిక స్క్రీనింగ్‌కమిటీకి కత్తిమీద సాములా మారింది.ఇందులో ప్రధానంగా సూర్యాపేట టికెట్ విషయంలో మాత్రం రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ల మధ్య తీవ్రస్థాయిలో వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి.ప్రధానంగా కరుడు గట్టిన కాంగ్రెస్‌వాదిగా పేరుగాంచిన దామోదర్‌రెడ్డి గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి చెందిన విషయం విధితమే.ఆయన ఐదు సార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు మంత్రిగా పని చేశారు.ప్రస్తుత ఎన్నికలో పోటీ చేసి చివరిగా తెలంగాణ అసెంబ్లీలో ఒక్కసారి అధ్యక్ష అనాలనే తపనలో ఆయన వున్నారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి, బట్టి విక్రమార్క అండదండలతో టికెట్ తనదేనన్న దీమాతో ఉన్నారు.అదేవిధంగా రేవంత్‌రెడ్డి కోటాలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి టికెట్ తనదేనన్న భరోసాతో కనిపిస్తున్నారు.రాష్ట్రంలో రాహుల్‌గాంధీని రేవంత్‌రెడ్డి అడిగే టికెట్లలో తన ఒక్క పేరు ఉంటుందనే నమ్మకంతో ఆయన ఉన్నారు.కాగా అధిష్టానం ఇప్పటికే మూడు విడతలుగా ప్రకటించిన జాబితాలో సూర్యాపేట పేరు లేకపోవడంతో జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ప్రధానంగా మొదటి లేక రెండవ జాబితాలోనే సూర్యాపేట పేరు ఉంటుందని అందరూ భావించారు.కానీ మూడో జాబితాలో కూడా పేరు లేకపోవడంతో కాంగ్రెస్‌లో మరింత ఉత్కంఠ నెలకొంది.కాగా ఢిల్లీ వార్‌రూమ్‌లో జరిగిన సమావేశంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బట్టి విక్రమార్కలు దామోదర్‌రెడ్డికి సినియార్టీ, రాయల్టీ గురించి ప్రస్తావించి టికెట్ ఇవ్వకపోతే సూర్యాపేట, తుంగతుర్తి, పాలేరు,ఇల్లందు, కోదాడ, నాగార్జున సాగర్ తదితర నియోజకవర్గాల్లో ప్రభావం పడుతుందని వారు చెప్పినట్టు వార్తలు వెలువడిన విషయం తెలిసిందే.దీంతో టికెట్ విషయంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి మధ్య తీవ్రస్థాయిలో వాదోపవాదాలు జరిగినట్టు ప్రచారం నడిచింది.రమేశ్‌రెడ్డికి టికెట్ ఇవ్వాల్సిందేనంటూ రేవంత్‌రెడ్డి గట్టిగా పట్టుబడుతుండగా సీనియర్ నాయకుడైన దామోదర్‌రెడ్డికే టికెట్ ఇవ్వాలని కొంతమంది సీనియర్ నాయకులతో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బలంగా వాదనలు వినిపించారు.దీంతో అధిష్టానం సూర్యాపేటను పెండింగ్‌లో పెడుతూ వస్తుంది.సూర్యాపేట టికెట్ ఫైనలైతేనే తుంగతుర్తి టికెట్ విషయంలో ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.ఈ క్రమంలో సూర్యాపేట సీటు ఎవరికి దక్కుతుందో అనే సందిగ్ధత నెలకొంది. ప్రధానంగా రేవంత్, ఉత్తమ్ ల కోటాలో ఈ టికెట్ ఎవరికి వరిస్తుందో అనే ఆతృతతో నాయకులు, కార్యకర్తలు చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. అసలు టికెట్ ఎవరికి ఫైనల్ అయిందో తెలియని గందరగోళం నెలకొంది. టికెట్లు రానివారికి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ, ఎంపీ, నామినేటెడ్ పోస్టులు ఇస్తామంటూ హామీలు ఇస్తున్నారని తెలిసింది.కాగా ఇటీవలే దామోదర్ రెడ్డి సూర్యాపేట కు వచ్చినప్పుడు టిక్కెట్ తనదే అనే జోష్ లో కనిపించారు.కానీ తిరిగి ఆయన మూడు,నాలుగు రోజుల నుంచి హైదరాబాద్ కె పరిమితం కావడం గమనార్హం. ఆయన అభిమానులు మాత్రం టిక్కెట్ దామన్నదే అంటూ ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు చేస్తూ హోరెత్తిస్తున్నారు. ఇదిలా ఉండగా పటేల్ రమేశ్‌రెడ్డి మాత్రం చివరికి బీఫామ్ తనకే వస్తుందనే నమ్మకంతో ఉన్నట్టు తెలుస్తుంది. కాగా ఈ నెల 10 వ తేదీతో నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుంది. మరి ఈ నేపథ్యంలో అధిష్టానం చివరి జాబితా ప్రకటిస్తుందా లేక అభ్యర్థికే డైరెక్టుగా బీ ఫామ్ ఇస్తుందా అనే ఉత్కంఠ నెలకొంది. అభ్యర్థి పేరు వెలువడగానే ఇక్కడ టికెట్ రాని వారు రెబల్‌గా బరిలో ఉండే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే మాత్రం కాంగ్రెస్ కు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.ఇదిలావుండగా దామోదర్‌రెడ్డి ప్రధాన అనుచరుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య మంగళవారం తుంగతుర్తిలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం సంచలనం సృష్టిస్తోంది.ఈ నామినేషన్ దాఖలు దేనికి సంకేతమోనన్న చర్చకు దారితీస్తుంది. ఈ పరిణామాలు ఎక్కడి వరకు దారితీస్తాయోనని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

అధైర్యపడకండి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- డీఎం నాగేశ్వరరావు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అకాల వర్షం నేపథ్యంలో రైతులు అధైర్య పడ వద్దని, రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ డి.నాగేశ్వర రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అకాల వర్షాల నేపథ్యం లో జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షం నుండి ధాన్యం తడిసి పోకుండా టార్పా లిన్‌లు కప్పాలని ముందే ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దారులు క్షేత్రస్థాయిలో ఉండి ఏ .పి.ఎం.లు,మానిటరింగ్ అధికారులు సమన్వయం తో పరిస్థితిని సమీక్షిస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో ఏర్పాటు చేసిన 207 కొనుగోలు కేంద్రాల ద్వారా 1,12, 275 మెట్రిక్ టన్నుల ధాన్యం ను 14,687 రైతుల నుండి కొనుగోలు 126 కోట్లు రైతులకు చెల్లింపు చేసినట్లు ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు.

కేసీఆర్ పథకాలే బీఅర్ఎస్‌ను గెలిపిస్తాయి

- ఎంపీపీ ఏడు దొడ్ల శ్వేతరవీందర్ రెడ్డి

నవతెలంగాణ-నాంపల్లి



భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని రానున్న సాధారణ ఎన్నికలలో మూడవసారి అధికారంలోకి తీసుకు వస్తాయని నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపును ఎవరు అడ్డుకోలేరన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల రైతుబంధు కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు, సర్పంచులు నాగులవంచ శ్రీలత నరేందర్ రావు, బల్గూరి విష్ణువర్ధన్ సాగర్, కోరె యాదయ్య, కారింగు నరసింహ, సపావట్ సర్దార్, బుషిపాక నగేష్, జెల్లల్ల సైదులు, భాష నాయక్, ఎండి సలీం, నాంపల్లి హనుమంతు, కోరే కిషన్, కోరే జయరాం, కర్నె యాదయ్య, ఎదుళ్ళ యాదగిరి, గుండెబోయిన సత్తయ్య, పంగ కొండయ్య పాల్గొన్నారు.

పత్తి రైతులు మద్దతు ధర పొందాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పత్తి పంటను సాగు చేసిన రైతులు పత్తిని సిసిఐ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని మార్కెట్ కార్యదర్శి ఎం. కిరణ్ కుమార్, బయ్యర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని హైదరాబాద్ రోడ్ కేశ్యా తండా వద్ద ఉన్నటు వంటి హైదరాబాద్ కాటన్ మిల్లు వద్ద కొబ్బరికాయ కొట్టి పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో 5 మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని ఇప్పటివరకు పీఏ పల్లి, కొండమల్లేపల్లి మండలాల పరిధిలోని ఉన్న శివ గణేష్, శ్రీ తిరుమల, హైదరాబాద్ కాటన్ మిల్లులలో మూడు చోట్ల సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో మిల్ నిర్వాకులు టీవీఎన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ ఓడిపోవడం ఖాయం'

నవతెలంగాణ-మునుగోడు

గత తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు అకర్షితులై బీఆర్ఎస్ బలపడాల్సింది పోయి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి కారణంగా పార్టీ పూర్తిగా బలహీన పడిందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి అన్నారు . మంగళవారం మండలంలోని చల్మడ గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బిఆర్ఎస్ కు రాజీనామా చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత పార్టీ నాయకులను రాజకీయంగా ఎదగకుండా అణిచివేయడంతోపాటు ఇబ్బందులకు గురి చేయడంతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కూసుకుంట్లకు కార్యకర్తలు ,ప్రజాప్రతినిధులు వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. 2018లో ఓటమిపాలు అయినా కానీ ఎమ్మెల్యే తీరులో మార్పు రాలేదని అన్నారు. జరగబోయే ఎన్నికలలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని తెలిపారు రాజీనామా చేసిన వారిలో చల్మడ గ్రామ శాఖ అధ్యక్షులు పగిళ్ల శ్రీరాములు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కొంక శంకర్, సింగిల్ విండో డైరెక్టర్ కొంక జ్యోతి శ్రీనివాస్, చల్మడ గ్రామ ఉప సర్పంచ్ గాదపాక లక్ష్మి యాదయ్య ఉన్నారు.

బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం : పైళ్ల వనిత రెడ్డి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి పైళ్ల శేఖర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి పైళ్ల వనిత కోరారు. మంగళవారం మండల పరిధిలోని పులిగిల్ల గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలనలో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరేలా మేనిఫెస్టోలో నిర్ణయించారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలలో అమలు చేస్తున్న దళిత బంధు,గృహలక్ష్మిపథకాలు మాకు ఎందుకు ఇవ్వలేదని, సొంత పార్టీ వాళ్లకే సంక్షేమ పథకాలను కట్టబెట్టారని,గ్రామస్తులు పైళ్ళ వనితను నిలదీశారు.ఈ కార్యక్రమంలో మండల బూత్ కమిటి ఇన్‌చార్జిలు,కోమిరెల్లి సంజీవ రెడ్డి,పడమటి మమత నరేందర్ రెడ్డి,డేగల పాండు,నోముల మల్లేష్,స్థానిక సర్పంచి,జక్క వెంకట్ రెడ్డి.ఎంపీటీసీ బండారు ఎల్లయ్య,నాయకులు మహేందర్ రెడ్డి, క్రిష్ణ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లో చేరిక

నవతెలంగాణ-భువనగిరి రూరల్

మండలంలోని తాజుపూర్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓరుగంటి విట్టల్ , ఓరుగంటి భాస్కర్ , బొమ్మరపు బద్రి ఎస్‌కె. యాకూబ్ బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే మూడోసారి గెలిపించాలని కోరుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మరపు సురేష్, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

'గొంగడి సునీతమ్మను భారీ మెజార్టీతో గెలిపిద్దాం'

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఆలేర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే అభ్యర్థి గొంగడి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో మూడోసారి గెలిపించుకుందామని మండల సోషల్ మీడియా కన్వీనర్ కొండ్ర సాయికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆసరా పింఛన్ రెండు వందల నుండి 3000 వరకు పెంచిన ఘనత దేశంలో సీఎం కేసీఆర్ కె దక్కిందని పేర్కొన్నారు. రైతుబంధు, రైతు బీమా, దళిత బందు, బీసీ బందు, గృహలక్ష్మి వంటి అనేక పథకాలను అమలు చేసి బంగారు తెలంగాణ మారుస్తున్నారని పేర్కొన్నారు.గ్యారెంటీ పథకాలతో గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ నమ్మొద్దని అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి గెలిపించి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

నవతెలంగాణ-తుర్కపల్లి

సబ్బండ వర్గాల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయమని తుర్కపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్ అన్నారు. మండలంలోని తుర్కపల్లి, వెంకటాపూర్, దత్తాయిపల్లి, వేల్పల్లి, ఇబ్రహీంపూర్ గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ మండల ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో తెలంగాణ ప్రాంతం చీకటిమయంగా మారిందని స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారు రాకతో వెలుగులు నిండాయన్నారు. ప్రతి ఇంట్లో ఏదో ఒక విధంగా సంక్షేమ పథకాలు పొందామని కేసీఆర్ కారు గుర్తుకే ఓటు వేస్తామని ప్రజలు హామీ ఇస్తున్నారన్నారు. మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతున్నారని,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆలేరు నియోజకవర్గంలో మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీ గెలవబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, %ఆ% వైస్ చైర్మన్ భికు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, మండల ఉపాధ్యక్షులు పనగట్ల రాజనర్సయ్య, వాసాలమర్రి సర్పంచ్ పొగుల ఆంజనేయులు, వెంకటాపూర్ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, %దీక్షూఎ% నియోజకవర్గ ప్రెసిడెంట్ ర్యాకల రమేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ తోనే గ్రామాలభివృద్ధి సాధ్యం : ఎంపీపీ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

బిఆర్ఎస్ తోనే గ్రామాలు అభివృద్ధి నోచుకుంటాయని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు మంగళవారం, పురపాలక కేంద్రం ఇంటింటి ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఒట్టు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ,కౌన్సిలర్, దేవరాయ కుమార్,బిఆర్ఎస్ తడకరమేష్ సీత వెంకటేశం దోర్నాల గణేష్ పాండు భారత గిరి వాస్ బాలరాజు శంకర్ ,తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ లో చేరిక

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండలంలోని నాయకుని తండాలో 20 కుటుంబాలు మంగళవారం కాంగ్రెస్‌లోకి చేరాయని ఆ పార్టీ గ్రామ అధ్యక్షులు బాణావత్ బాలు నాయక్ తెలిపారు. వారిని మాజీ సీఎల్పీ నేత, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన మేరావత్ కిచ్యా నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కుటుంబ సభ్యుడిగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీలో పని చేయాలని చేరానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారు మేరావత్ కిచ్యా, మేరావత్ స్వామి మన్య,మేరావత్ రవి బురో, మేరావత్ కీమా, మేరావత్ హన్య, మేరావత్ హునా, మేరావత్ గోనా, మేరావత్ నాగు, మేరావత్ రమేష్,మేరావత్ లచ్చు,మేరావత్ దత్తు, మేరావత్ హనుమంత రావు, మేరావత్ సూర నాయక్,మేరావత్ స్వామి,మేరావత్ రంగా,మేరావత్ మాలిక్, మేరావత్ మంగా, మేరావత్ హరిసింగ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ కమిటీ కర్నాటి లింగారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రమావత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ముని నాయక్, నాగేందర్ నాయక్, బిచ్యాలు నాయక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం పొన్నం లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు తీసుకువెళ్లాలని టిఆర్ఎస్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో మూడోసారి కేసీఆర్ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, పార్టీ నాయకులు గుండెబోయిన సైదులు, గోధుమగడ్డ జలంధర్ రెడ్డి, బెల్లీ సత్తయ్య, సిలివేరు శేఖర్, పందిరి రమేష్ ,పాటి మాధవరెడ్డి ,రుద్రవరం యాదయ్య, కోనేటి ఎల్లయ్య, చిత్రగంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా బాబురామ్ నాయక్

నవతెలంగాణ-దేవరకొండ

మలిదశ తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు కేతావత్ బాబు రామ్ నాయక్ దేవరకొండ నియోజకవర్గం నుండి విద్యార్థుల రాజకీయ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా కేతవత్ బాబు రామ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు నిర్వహించటం జరిగిందన్నారు. ఉచిత విద్య, వైద్యం కల్పించటం కోసం, అమరవీరుల స్ఫూర్తితో పని చేస్తూ ప్రస్తుతం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొడ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా విద్యార్థుల రాజకీయ పార్టీ తరుపున పోటీ చేస్తున్నట్లు తెలిపారు.

ఇంటింటి ప్రచారంలో నోముల భవాని

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండలంలోని గొడమడక గ్రామంలో నాగార్జున సాగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్ సతీమణి నోముల భవాని మంగళవారం ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నాగార్జున సాగర్ నియోజకవర్గం అభివృద్ధి జరగాలి అంటే మరొకసారి నాగార్జున బిఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ ని భారీ మెజార్టీ తో గెలిపించలని కోరారు. ఈ కార్యక్రమం లో హలియా సర్పంచ్ బూడిద మల్లికార్జున్, విరబోయిన మల్లికార్జున్,మార్కెట్ డైరెక్టర్ బూడిద హరికృష్ణ,మండల ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు పగడాల పెద్దిరాజు,మండల సీనియర్ నాయకుడు పగడాల సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు పచ్చిపాలా కొండల్, గ్రామ యూత్ అధ్యక్షుడు విరబోయిన రామరాజు, నాగరాజు, రమేష్, రాంబాబు, వెంకటేశ్వర్లు, బుచ్చలు, రమయ్య, ఎండుకొండల్, చిన్న అంజయ్యతదితరులు పాల్గొన్నారు.

పెద్దకాపర్తి నుండి బైక్ ర్యాలీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-చిట్యాల

నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నామినేషన్ వేసే కార్యక్రమానికి చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. పెద్దకాపర్తి గ్రామశాఖ అధ్వర్యంలో... కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నల్గొండ కు నామినేషన్ కార్యక్రమానికి మంగళవారం తరలి వెళ్లారు.

నామినేషన్ వేసిన మేడి ప్రియదర్శిని

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేడి ప్రియదర్శిని మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మూడేళ్లుగా బీఎస్పీ ఇన్చార్జిగా ప్రజా సమస్యలపై ప్రజలకు మద్దతుగా ఉంటూ పోరాడుతున్నానన్నారు. ప్రతి గ్రామ గ్రామానికి తిరుగుతుంటే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేలు వర్గ పోరు తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. రాజ్యాంగమే మేనిఫెస్టో ఉండే విధంగా బీఎస్పీ విద్యా, వైద్యం, ఉపాధి కోసం కృషి చేస్తానన్నారు. ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ ఉపాధక్షులు పావిరాల నర్సింహా యాదవ్,వివిధ మండల అధ్యక్షులు మండల కమిటీ లు బూత్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ- చింతపల్లి

చింతపల్లి మండలం కిష్టరాయనిపల్లి గ్రామానికి చెందిన 10కుటుంబాలు మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్,కిష్టరాయనిపల్లి ఎంపిటిసి దొంతం కమలమ్మ వెంకట్ నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలునాయక్ గారి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు.పార్టీలో చేరిన వారిలో ఆవుల రమేష్, నిమ్మల నరేష్, అనిమల్ల లాభన్, వొట్టికోటి శివకుమార్, ఆవుల ప్రేమ్ కుమార్ లతో పాటు ఉపసర్పంచ్ గొడ్డెటి రమేష్,దొంతం రంగారెడ్డి,,మీడిదొడ్డి యాదయ్య, మీడిదొడ్డి లక్ష్మనారి, నేరటి వెంకటయ్య, కొప్పుల రాంరెడ్డి దేవేందరన్న యువసేన చింతపల్లి మండల అధ్యక్షులు చింతకుంట్ల రాకేష్ తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలంలోని మాల్, కుర్మేడ్, గొల్లపల్లి, యం మల్లేపల్లి గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం నాయకులూ నేనావత్ కిషన్ నాయక్ మరియు రామావత్ జగన్ లాల్ నాయక్ గార్ల సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరి నేడు నియోజక వర్గానికి వస్తున్న సందర్భంగా పార్టీ శ్రేణులు కిషన్ నాయక్ గారికి ఘన స్వాగతం పలికారు. వివిధ ఆలయాలయాల్లో పార్టీ శ్రేణుల తో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మండలంలోని నరసర్లపల్లి గ్రామానికి చెందిన 60 కుటుంబాలు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు, మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ సుమతి రెడ్డి, గోపిడి కిష్టారెడ్డి, ఉజ్జిని నరేందర్ రావు ఉన్నారు. అలాగే తీరేడుకు చెందిన 50మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,గోపిడి కిష్టారెడ్డి,ఉజ్జిని నరేందర్ రావు,గంటేలా ఆంజనేయులు ఉన్నారు.

ఓటు హక్కుపై చైతన్య సదస్సు

నవతెలంగాణ -దేవరకొండ

కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్యర్యంలో ఓటు హక్కు పై చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా క్షేత్ర ప్రచార అధికారి జి.కోటేశ్వర్ రావు తెలిపారు. ఇందులో భాగంగా నేడు దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు మంగళవారం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ, స్విఫ్ జిల్లా నోడల్ అధికారి ప్రేమకరణ్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా తొలిసారి ఓటు వేయబోతున్న యువతకు, ఎన్నికల మొబైల్ యాప్ ల వినియోగంపై చైతన్యం చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఆ ఇద్దరి మధ్య సయోధ్య కుదిరిందా..?

- గత కొన్నేళ్లుగా ఉప్పు నిప్పుగా ఉన్న ఇద్దరు గులాబీ నేతలు ఒక్కటయ్యారా..?
- అసంబ్లీ ఎన్నికల వేడుకల సందర్భంగా విభేదాలు మరిచారా?
- ఇరు నేతల మధ్య కోల్డ్ వార్ ముగిసినట్లేనా ?
- అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా వీరి రాజకీయాలు నడుస్తున్నాయా..?
- ఎంసీ కోటిరెడ్డి, నోముల భగత్ మధ్య తాజా పరిణామాలు

నవతెలంగాణ-పెద్దవూర



ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికయిన ఎంసీ కోటిరెడ్డి, నాగార్జున సాగర్ నియోజకవర్గం ఎంఎల్ఏ నోముల భగత్ మధ్య గత రెండేళ్లుగా కోల్డ్ వార్ నడుస్తోంది. ఇన్నాళ్లు ఎడమొహం, పెడమొహంగా వుంటూ ఒకరి కొకరు సహకారం అందించు కోకుండా వైశమ్యాలతో సభలు, సమావేశాలు నిర్వహించు కుంటూ వస్తున్నారు. దీంతో భగత్ వర్గం కోటిరెడ్డి వర్గం ఒకరికొకరు ఎవరికీ వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహారిస్తున్నారు. ఒకే ఒరలో రెండు కత్తులు ఇమడవు అన్నట్లు మొన్నటి వరకు సై అంటే సై అన్నారు ఆ ఇద్దరు నేతలు. మాటలు కరువైన నేతలిద్దరు కెటీఆర్‌కి తామే రెండు కళ్లమని చెప్పుకుంటున్నారు. ఒకే వేదికను పంచుకుంటున్నారు. పచ్చగడ్డి వేస్తే భగ్గుమన్న ఈ ఇద్దరి నేతల వైరం కేటీఆర్ క్లాస్ తో కొలిక్కి వచ్చిందా అంటే అది నిజమే అనుకుంటున్నారు ప్రజలు.

నోముల భగత్ కంటే ముందే ఎంసీ కోటిరెడ్డి రాజకీయ ప్రయాణం ప్రారంభమైంది. తెలంగాణ ఏర్పాటు అయిన తరువాత కాంగ్రెస్ పార్టీ నుంచి టీఆర్ఎస్‌లో చేరారు. 2018 ఎన్నికల్లో ఎంఎల్ఏ గా సీటు సాధించు కోవాలని విశ్వ ప్రయత్నాలు చేశారు. అయిటే అప్పట్లో నోముల నరసింహమ్మయ్యకు అధిష్టానం సాగర్ సీటు కేటాయించింది. అయితే అప్పటినుంచి ఆయన వర్గీయలు నామమాత్రంగా ఉండడం, ప్రచారంలో పాల్గొనక పోవడం, ఎప్పుడు రాజకీయంగా ఒకరి కొకరు ఎదురు పడక పోవడంతో వర్గ పోరు తారస్థాయికి చేరుకుంది.

టిఆర్ఎస్ అధిష్టానం ఎంసీ కోటిరెడ్డిని పిలిపించు కోని ఎంఎల్ సీ ఇస్తామని చెప్పారు. అప్పటినుంచి ఆ ఇద్దరు కలిసి పొలిటికల్ కెరీర్ మొదలు పెట్టిన ఇద్దరు నేతలు ఒకే వేదికలో, ఒకే రాజకీయ పార్టీలో తమ ప్రయాణాన్ని ప్రారంబించారు.ఆ ఎన్నికల్లో నోముల నరసింహమ్మాయ్య గెలుపుకు కోటిరెడ్డి ఎంతో సహాయ సహకారాలు అందజేశారు.ఆ తరువాత అనుకున్నట్లు గానే 2021 లో కోటిరెడ్డి కి ఎంఎల్ సీ ఇచ్చింది.

సాగర్ ఉప ఎన్నికల్లో..

2021 లో జరిగిన ఉప ఎన్నికల సమయంలో భగత్ కు, కోటిరెడ్డికి మధ్య కొంత కాలం విభేదాలు, వర్గాపోరు తారాస్తాయికి చేరుకుంది. నియోజకవర్గంలో ఎక్కడ సూసినా భగత్, కోటిరెడ్డివర్గాల పోరు నువ్వా నేనా అన్నట్లుగా వుంది అప్పటి నుంచి తగ్గేదే లేదంటూ కోటిరెడ్డి వర్గం వేరుగా మారింది. సభలు, సమావేశాలు, పార్టీ కార్యక్రమాలు వేరువేరుగా చేపట్టారు. దశాబ్ది ఉత్సవాలలోకూడా వేరువేరుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. 2023 లో మళ్ళీ భగత్ కు సీటు కేటాయించడంతో అయన అసమ్మతి వాదులు పెద్దవూర, తిరుమల గిరి సాగర్, గుర్రంపూడ్, నిడమానూరు, త్రిపురారం, అనుముల మండలాలలో కోటిరెడ్డి వర్గం సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. చేరికలు ఎక్కువగా వుండడంతో ఇక లాభం లేదని నియోజకవర్గంలో కాంగ్రెస్‌లో చేరని బిఆర్ఎస్ సర్పంచులు, ఎంపీటిసిలు, ప్రదాన కార్యకర్తలను, ఎంసీ కోటిరెడ్డిని, రామచందర్ నాయక్‌ను అధిష్టానం హైదరాబాద్ పిలిపించుకొని నియోజకవర్గం ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించింది.

కాంగ్రెస్ లోకి వలసలు..

ఆతరువాత నాగార్జున సాగర్ నియోజకవర్గం లో మలిగిరెడ్డి లింగారెడ్డి,గాలి రవికుమార్, సాగర్ తిరుమలగిరి, పెద్దవూర, గుర్రంపూడ్, త్రిపురారం, అనుముల మండలాలలో భారీ సంఖ్యలో సర్పంచులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు. అయితే వలసలు ఆగిపోతాయని అలోచించి కోటిరెడ్డికి ఇంచార్జి అప్పగించారు. అప్పట్లో భగత్‌కు ఎంసీ కోటిరెడ్డి కి కొంత కాలం ఈ ఇద్దరు నేతల మధ్య విభేదాలు తీవ్రంగా ఉన్నా ఇప్పుడు మాత్రం.. ఇద్దరూ కలిసే తిరుగుతున్నారు. ప్రచార సమయంలో గతంలో ఎన్నడూ లేని విదంగా ఇద్దరూ ఒకే టేబుల్ పై కూర్చొని భోజనం చేయడం, అల్పాహారం తినడం వంటివి చేస్తుండడంతో మళ్ళీ ఆ ఇద్దరు ఒక్కటయ్యారని కలిసి ప్రచారం నిరహిస్తున్నారని వర్గాపోరు సమసి పోయిందని ప్రజల్లో చర్చ జరుగుతుంది. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో ఎన్నికలలో గులాబీ అభ్యర్థిని భగత్ ఎలాగైనా గెలిపించుకొని అధిష్టానం వద్ద మార్కులు కొట్టాలని కోటిరెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తుంది. అందులో బాగాంగగానే ఇద్దరూ కలిసి తిరగడం, ప్రచారం చేయడం, పార్టీలో చేర్చుకోవడం వంటివి జరుగుతున్నాయని ప్రజలు చర్చించు కుంటున్నారు.

సాగర్ మున్సిపాలిటీలో ఎంఎల్‌సీ వర్గం కౌన్సిలర్లు 07 గురు ఉన్నారు. వీరికి మున్సిపాలిటీలో తగిన ప్రాదాన్యత ఇవ్వడం లేదని వీరంతా కాంగ్రెస్ పార్టీ లోకి చేరాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ విషయం తెలుసుకొని గత కొద్దీ రోజుల క్రితం నాగార్జున సాగర్ విజయ్ విహార్ లో కౌన్సిలర్ల కు కోటిరెడ్డి క్లాస్ తీసుకున్నారు. దాంతో అందులో ఇమడలేక, పార్టీ మారలేక సంధిగ్ధం లో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో సాగర్లో గులాబీ జెండా ఎగరడం కష్టంగానే కనిపిస్తుంది. ఆరు డిక్ల రేషన్ లతో కాంగ్రెస్ ఫుల్ జోష్ లో ఉంటే బిఆర్ఎస్ మాత్రం వర్గపోరుతోనే సరిపుచుకుంటుందని చర్చ జరుగుతుంది. దీంతో ఈసారి సాగర్ ఎన్నికల్లో ప్రజలు ఎవరికీ తీర్పు నిస్తారో కౌంటింగ్ వరకు ఎదురు చూడాల్సిందే మరీ.

ఎన్నికల వేళ ఉపాధి భేష్..

పొద్దున నుండి సాయంత్రం వరకు జాతరే జాతర

కళాకారులకు మంచి ఆదరణ

పెట్రోల్ పంపులు, మద్యం అమ్మకాలు జోరు

నవతెలంగాణ-బొమ్మలరామరం

ఎన్నికల పుణ్యమాఅంటూ పలు రంగాల వారికి ఉపాధి లభిస్తోంది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు గెలవడానికి ఎంత ఖర్చైనా వెనుకాడకపోవడంతో ప్రచారంలో ఉపయోగించే డప్పులు, జెండాలు, టోపీలు భారీగా ఖర్చు పెడుతుంటారు. ప్రచారంలో పాల్గొన్న వారికి టిఫిన్లు, మధ్యాహ్నం భోజనాలు, రాత్రి అయితే మద్యం అందజేస్తున్నారు.దీంతో ఆయ రంగాల వారికి భారీగా డిమాండ్ పెరిగింది.

కూలీలకు ఉపాధి..

ఎన్నికల ప్రచారంలో పాల్గొనే అభ్యర్థులు తమ జనసంఖ్య బలం చూపించుకునేందుకు అడ్డ మీద కూలి పని చేసుకునే వారిని వెంట వేసుకున్నారు.అంతేకాకుండా మూలకున్న ముసలవ్వతో పాటు చిన్న పిల్లలను కూడా పార్టీల వెంబడి తిప్పుతున్నారు.వారికి డబ్బులతో పాటు భోజనం వసతి కల్పిస్తారు. ఎన్నికలు ఎలాగైనా ఉపాధి కల్పిస్తున్నాయని. పలువురు కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తే ఆ గ్రామంలోని కొంతమందిని ప్రచారానికి తీసుకెళు న్నారు.

డప్పు, బ్యాండ్ కళాకారులకు డిమాండ్..

అభ్యర్థులు నాయకులు ప్రదర్శనాలు, బహిరంగ సభలు, సమావేశాలకు డప్పు, బ్యాండ్, మేళాలు సర్వ సాధారణంగా మారింది. ప్రచారాల్లో హంగు, ఆర్భాటం చూపాలని డప్పులు, బ్యాండ్ చప్పుళ్లలో గ్రామాల్లోని విధుల్లో తిరుగుతారు. ఈ క్రమంలో కళాకారులకు మంచి డిమాండ్ ఏర్పడింది.

పూలదండలకు బలే గిరాకీ..

ఎన్నికల ప్రచారం తోడు ఈ నెల అంతా పెళ్లి ముహూర్తాలు ఉన్నాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ వార్డులకు, గ్రామాలకు వచ్చే అభ్యర్థులకు పూలదండలు వేసేందుకు నాయకులు ఈ మధ్యపొడి పడుతున్నారు. ఇటీవల కొత్తగా పెద్ద ఎత్తున పూల వర్షాలు కుర్పుపించడం. పెద్ద లీడర్లు గ్రామాల వెంబడి తిరిగితే,క్రెయిన్లతో భారీ గజమాలలో వేయడం కనిపిస్తుంది. దీంతో పూల దండలు అమ్మేవారు వ్యాపారం బాగా నడుస్తుంది.

టిఫిన్ సెంటర్లు హెూటల్ జోరు..

ప్రచారాలు, సభలకు వెళ్లే ముందు నాయకులు కార్యకర్తలకు ఉదయం పూట టిఫిన్ లు తప్పనిసరి, మధ్యాహ్నం భోజనం కల్పిస్తుండడంతో హెూటల్లో రద్దీ పెరిగింది. అభ్యర్థులు ఆర్డర్ చేసిన చోటుకే భోజనాన్ని పంపిస్తున్నారు.దీంతో హెూటల్ యజమానులు మంచి వ్యాపారంతో పాటు పబ్లిసిటీ సైతం లభిస్తుందని భావిస్తున్నారు.

మద్యం అమ్మకాలు జోరు..

ఎన్నికల ప్రచారంలో పాల్గొనే కార్యకర్తలకు, నాయకులకు, సుక్క లేనిదే బండి ముందుకు సాగదు. సాయంత్రం అయితే మద్యం ఇవ్వాలి. అలా చేస్తేనే మరుసటి రోజు సమయానికి ప్రచారంలోకి చేరుకుంటారు. ఎన్నికల సమయంలో గిరాకీ ఎక్కువగా ఉండే వాటిలో మద్యం ముందు వరుసలో ఉంటుంది.

పెట్రోల్ బంకులకు..

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ బలాన్ని చాటుకునేందుకు పెద్ద ఎత్తున కాన్వాయ్ నిర్వహిస్తున్నారు. అభ్యర్థి మద్దతుదారులు పదుల సంఖ్యలో కార్లు, సుమోలు, వినియోగిస్తున్నారు, బైక్ లో ర్యాలీల సందర్భంలోనైతే, పెట్రోల్ బంకులో బారు తీరాల్సిందే. బైక్లపై ప్రచారానికి వెళ్లే నాయకులు, కార్యకర్తలకు అభ్యర్థులు పెట్రోల్ పోయిస్తున్నారు. అలాగే సమావేశాలు నిర్వహణకు అవసరమయ్యే టెంటులు, కుర్చీలకు, గిరాకీ పెరిగింది. ఏది ఏమైనా ఎన్నికలు కొన్ని వ్యాపారం వర్గాలకు కూలీలకు మంచి ఉపాధి కల్పిస్తున్నాయి.

పౌరుని చేతిలో బ్రహ్మాస్త్రం సీ-విజిల్

● జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సి-విజిల్ యాప్ లో ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై వచ్చిన ఫిర్యాదులను 100 నిమిషాలలో పరిష్కరించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించినచో ప్రజలు సి-విజిల్ యాప్ లో ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. బాధ్యతాయుత పౌరుని చేతిలో బ్రహ్మాసం సి-విజిల్ యాప్ అని, ఇందులో ఓటర్లను బెదిరించడం, ప్రలోభాలకు గురిచేయడం, నగదు, వస్తువులు, మద్యం ద్రవ్యాలు పంపిణీ చేయడం, ప్రజల ఆస్తులను అనుమతి లేకుండా ప్రచారాలకు వినియోగించడం, కుల మత ద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం, ఓటర్లను రవాణా, అసత్య వార్తల ప్రసారం, చెల్లింపు వార్తలు ప్రచురణ, మారణాయుధాలు కలిగి ఉండడం, ఇతర ఎన్నికలకు సంబందించిన ఫిర్యాదులను చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదులకు సంబంధించిన ఫోటోలు, వీడియో లను వెంటనే సి-విజిల్ లో అప్లోడ్ చేయడంతో నిర్ణీత కాల వ్యవధిలో ప్లైయింగ్ స్క్వాడ్ టీం ఆ ప్రాంతానికి చేరుకుని విచారణ జరిపి 100 నిమిషములలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు సి విజిల్ ఆప్ ద్వారా 306 పిర్యాదులు రాగా 100 నిమిషాల వ్యవధి లో పరిష్కరించడం జరిగిందని తెలిపారు.

'9 ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది శూన్యం'



నవతెలంగాణ-నాగార్జునసాగర్

9ఏళ్లలో బిఆరెస్ ప్రభుత్వం నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చేసింది శూన్యమని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు 10వ వార్డు కౌన్సిలర్ తిరుమలకొండ మోహన్ రావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పైలాన్ కాలానికి చెందిన వివిధ పార్టీల నుండి సుమారు 50 కుటుంబాల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరిని మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.అనంతరం మాట్లాడుతూ...నాగార్జునసాగర్ లో రోడ్లు,కాలేజీలు కాంగ్రెస్ పార్టీ హయాంలో ఏర్పాటయ్యాయని బిఆరెస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మొదటి ఏడాదిలోనే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాల భర్తీ,ప్రతి పేదింటి మహిళలకు మహాలక్ష్మి పథకం క్రింద ప్రతినెల 2,500, 500 రూపాయలకే గ్యాస్, మహిళలు రాష్ట్రంలో ఎక్కడ ప్రయాణం చేసిన ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద ప్రతి ఇండ్లలో 200 యూనిట్లు వరకు కరెంటు ఉచితం, ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఐదు లక్షలు ఇల్లు ఇచ్చి నిర్మిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి,తుమ్మల పల్లి శేఖర్ రెడ్డి,శంకర్ నాయక్,వైన్స్ ప్రసాద్,ఓర్సు నరసింహారావు,ఉంగరాల శ్రీను,రంగా రెడ్డి,మీ సేవ సుమన్,నాగరాజు, జంగయ్య, వేణు, శంకర్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వీరేశంను గెలిపించాలంటూ ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశమును గెలిపించాలని కోరుతూ ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని మండలాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను వెంటనే అమలు చేస్తారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో నాయకులు బండవెంకటే రెడ్డి, విశ్వనాధుల కర్నాకర్, తంగెళ్ల రాంరెడ్డి, దండి నాగేశ్వర్ రావు, తండు భద్రయ్య, తీగల లక్ష్మయ్య, దండి రఘు, సాయి, శంకర్, రాజు, శ్రవన్, శివ, మధు, నవీన్, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

చిరుమర్తిని గెలిపించాలంటూ ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని వల్లభాపురం గ్రామంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని కోరుతూ జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చిరుమర్తి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బీమనబోయిన ప్రసాద్, ఉపాధ్యక్షుడు నిమ్మల సైదులు,మాజీ సర్పంచ్ బీమనబోయిన వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మాధ లక్ష్మీనారాయణ, బత్తిని రామకృష్ణ,అంబటి శ్రీనివాస్, మొర్సు శ్రీనివాస్, కాడింగు సైదులు, జోగు వెంకన్న, భూపతి సైదులు, తీరుపారి లింగుస్వామి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు..

మండలంలోని చందంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. పార్టీలో చేరిన వారిలో చీమల లింగయ్య, విప్పులపల్లి పుల్లయ్య, చిర్రబోయిన రాము, మీడబోయిన సైదులు, విప్పుల పల్లి శ్రీను, విప్పులపల్లి బీక్షమయ్య, కావేటి జంగయ్య, కావేటి మధు, మీడబోయిన నాగరాజు, చిర్ర బోయిన బిక్షం, చిర్ర బోయిన నాగరాజు, విప్పుల పల్లి లింగయ్య, చిర్ర బోయిన నరేందర్, చిర్ర బోయిన సైదులు,బాత్క నాగరాజు తదితరులు ఉన్నారు.

3వ స్నాతకోత్సవానికి ఎంజీయూ ముస్తాబు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మూడవ స్నాతకోత్సవానికి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ముస్తాబు అయింది. బుధవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో జరగనున్న స్నాతకోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి. పేర్కొన్నారు. మంగళవారం యూనివర్సిటీలో ఆయన ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. మూడవ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీల కులపతి డా తమిళిసై సౌందర రాజన్, ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య ఎస్ రామచంద్రం ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-కేతపల్లి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన కేతపల్లి మండల కేంద్రంలోని 65 నెంబర్ జాతీయ రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కేతపల్లి గ్రామానికి చెందిన మారగోని మైసయ్య(73) తండ్రి వీరయ్య అను అతను కేతపల్లిలోని చర్చి వైపు నుండి డి పాల్ స్కూల్ వైపుకు తన సైకిల్ పైన ఎన్ హెచ్ నెంబర్ 65 రోడ్డు దాటుచుండగా అదే సమయంలో సూర్యాపేట వైపు నుండి నకిరేకల్ వైపు వెళ్ళుచున్న బాసాల వెంకన్న నివాసం చిత్తలూరు గ్రామం అను అతను తన బైకును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి టక్కరి ఇవ్వగా మారగోని మైసయ్యకు తలకు మరియు ఇతర చోట్ల గాయాలై చనిపోయినాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృతుని భార్య మారగోని పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కేతపల్లి ఎస్సై శ్రీకాంత్ చెప్పారు.

ఎంజీయూ ఇన్‌చార్జ్ రిజిస్ట్రర్ గా ఆచార్య అల్వాల్ రవి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ యూనివర్సిటీ తాత్కాలిక రిజిస్ట్రర్ గా వైస్ ఛాన్సలర్ వేణుగోపాల్ రెడ్డి టూ ఓఎస్ డి గా విధులు నిర్వహిస్తున్న ఆచార్య డాక్టర్లు అల్వాల్ రవికి ఇంచార్జ్ రిజిస్టర్ గా బాధ్యతలు అప్పగిస్తూరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వేణుగోపాల్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు రిజిస్ట్రార్ గా పనిచేసిన తుమ్మ కృష్ణారావు గత నెల 31న ఉద్యోగ విరమణ చేయడంతో రిజిస్టర్ పదవి ఖాళీగ ఉంది. తాత్కారికంగా ఇంచార్జ్ రిజిస్టర్ గా అల్వాల్ రవి విధులు నిర్వహించనున్నారు.

బీఆర్ఎస్‌దే గెలుపు: చిరుమర్తి

నవతెలంగాణ-కేతపల్లి

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతేపల్లి మండలంలోని కొర్లపాడు, ఇప్పలగూడెం గ్రామాలలో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, మండల అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి జడ్పిటిసి బొప్పని స్వర్ణలత వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు.. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు నేతలు కార్యకర్తలు బీ ఆర్ ఎస్ పార్టీ లో చేరారు.పార్టీ లో చేరిన వారికి చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



వికలాంగుల హక్కుల పోరాట సమితి నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవనంలో మంగళవారం జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్న యాదవ్ అధ్యక్షతన హైదరాబాదులో ఈ నెల 11వ తేదీన జరగనున్న మాదిగల విశ్వరూప మహాసభ కరపత్ర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విహెచ్ పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గద్దం ఖాసిం మాట్లాడుతూ 29 సంవత్సరాల నుండి మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమాలు చేయడం జరుగుతుందని డిసెంబర్లో జరగబోయే పార్లమెంటు సమాచారం కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కోరారు మాదిగల విశ్వరూప మహాసభకు నలగొండ జిల్లా నుండి వికలాంగులు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో విహెచ్ పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుద్దేటి సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరుకొండ శంకర్స్ హెచ్ పిఎస్ నాయకులు బొడ్డు సైదులు, దేవరకొండ వెంకన్న, ఇంద్రకంటి నాగేష్, మట్టోజు నరేష్ చారి, తేల కంటి గూడెం లింగయ్య, నందికొండ యాదగిరి, తిప్పర్తి రవి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతు

● మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్‌కి సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన సిపిఐ దేవరకొండ నియోజకవర్గ మండల కార్యవర్గ సభ్యులు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్, సిపిఐల మధ్య స్పష్టంగా పొత్తు ఖరారైందని, కాంగ్రెస్ ని గెలిపించేందుకు సిపిఐ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ నాయక్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, బొడ్డుపల్లి వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నట్వ గిరిధర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శులు, మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి మూకుమ్మడి రాజీనామా

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నకిరేకల్ నియోజకవర్గానికి చెందిన పలువురు బిజెపి నాయకులు మంగళవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. చిట్యాల పట్టణానికి చెందిన బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు పల్లపు బుద్ధుడు, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ చెరుకు లింగస్వామి గౌడ్ తోపాటు మరో 50 మంది రాజీనామా చేసినట్లు ప్రకటించారు. భవిష్యత్తు కార్యాచరణను ఒకటి రెండు రోజుల్లో ప్రకటిస్తానని శేపూరి రవీందర్ తెలిపారు.



ఎమ్మెల్యే సతీమణి ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-దేవరకొండ

బీఆర్ఎస్ హయాంలోనే దేవరకొండ ప్రగతిబాట అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి రమావత్ శామల అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని 14వ వార్డు,3వ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు . కారు గుర్తుకు ఓటు వేసి రవీంద్ర కుమార్ భారీ మెజార్టీతో గెలిపించి దేవరకొండ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన ప్రతి పథకం ప్రతి పేదోడి ఇంటికి చేరిందని తెలిపారు.మిషన్ భగీరథ నీటితో గ్రామాల్లో నీటి గోస తీర్చిన గులాబీ పార్టీని గుండెల్లో పెట్టుకుని కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదిస్తే మరింతగా అభివృద్ధి చేయడం ఖాయం అన్నారు. అంతకుముందు 3 వ వార్డులో 50 మంది బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,వైస్ చైర్మన్ రహత్ అలీ,నీల రవి కుమార్,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,కౌన్సిలర్లు రాజియా సుల్తానా, చెన్నయ్య,ముడావత్ జయప్రకాష్ నారాయణ,చిత్రంప్రదీప్, జయలక్ష్మి,పొట్ట మధు, జమీర్, అథీక్, ఆజీమ్, సీతారాం, అంజనేయులు, గణేష్, ఉపేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.